

అనిల్‌కుమార్‌కు అరుదైన గౌరవం

Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సోమవారం 21 అక్టోబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 126 పేజీలు 08 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## అతిసారం మరణాలపై సమగ్ర విచారణ

### గొర్లలో వైద్యశిబిరాలను కొనసాగించాలి: సీఎం ఆదేశాలు

అమరావతి-సూర్య వాస్తవం



**అమరావతి-సూర్య వాస్తవం:** విజయనగరం జిల్లా గొర్లలో అతిసారం మరణాలపై సీనియర్ ఐఏఎస్ అధికారితో విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. గొర్లలో అతిసారంతో 8 మంది చనిపోయిన ఘటనపై సీఎం చంద్రబాబు ఆదివారం సమీక్ష చేశారు. ప్రస్తుతం గ్రామంలో పరిస్థితి, బాధితులకు అందుతున్న వైద్య సాయం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి, సురక్షిత తాగునీరు అందిస్తున్నామని జిల్లా అధికారులు సీఎంకు తెలిపారు. అయితే, అసలు కారణాలపై పూర్తి స్థాయి విచారణ జరపాలని సీఎం నిర్ణయించారు. సీనియర్ ఐఏఎస్ అధికారి కె.విజయానంద్‌తో విచారణ జరిపించాలని నిర్ణయించారు. మరణాలకు అసలు కారణం ఏంటీ? ప్రభుత్వ శాఖల పరంగా ఉన్న సమస్యలు ఏంటీ? అనేది తెలుసుకునేందుకు సమగ్ర విచారణ జరపాలని సీఎం భావిస్తున్నారు. ఆ ప్రాంతంలోని నీటిని ఎప్పటికప్పుడు పరీక్షలకు పంపాలని, సమస్య పరిష్కారమయ్యే వరకు తాగునీరు సరఫరా చేయాలని, వైద్య శిబిరాలు కొనసాగించాలని సీఎం ఆదేశించారు. వైద్యఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు ధైర్యం చెప్పి, సమస్య పరిష్కారమయ్యే వరకు వారికి అండగా ఉండాలని అధికారులకు సూచించా

**శిక్ష.. ఒక హెచ్చరికలా ఉండాలి!**

**బద్వేల్ ఘటనపై అధికారులకు సీఎం సూచన** కడప జిల్లా బద్వేల్‌లో ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్ పోసి, నిప్పంటించి, ఆమె మరణానికి కారణమైన నిందితుడిని వెంటనే శిక్షించేందుకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. విద్యార్థిని మృతిపై ఆదివారం 'ఎక్స్' వేదికగా సీఎం విచారం వ్యక్తం చేశారు. 'ఈ ఘటన నన్ను ఎంతగానో కలచివేసింది. బాధితురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరం. ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థిని ఒక దుర్మార్గుడి దుశ్చర్యకు బలైపోయింది. నిందితుడిని అరెస్టు చేశామని జిల్లా అధికారులు తెలిపారు. ఈ కేసులో వేగంగా విచారణ పూర్తి చేసి, నిందితుడికి మరణశిక్ష స్థాయి శిక్ష పడేలా చూడాలని అధికారులను ఆదేశించాను. మహిళలు, ఆడబిడ్డలపై అఘాయిత్యాలు చేసే వారికి ఈ ఘటనలో పడే శిక్ష ఒక హెచ్చరికగా ఉండాలని అధికారులకు సూచించాను. బాధిత కుటుంబానికి న్యాయం చేయడం అంటే హంతకుడిని త్వరగా, చట్టబద్ధంగా, కఠినంగా శిక్షించడమే. అందుకు ప్రత్యేక కోర్టులో ఫాస్ట్ ట్రాక్ విధానంలో కేసు విచారణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాను' అని సీఎం వెల్లడించారు. కాగా, విద్యార్థిని మృతిపై బీసీ సంక్షేమశాఖ మంత్రి, కడప ఇన్‌చార్జ్ మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాలిక కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

## ఇజ్రాయిల్ దాడులపై అమెరికాకు ఇరాన్ హెచ్చరిక



ఇరాన్-సూర్య వాస్తవం

ఇజ్రాయిల్ దాడులపై అమెరికాకు ఇరాన్ హెచ్చరికఇస్లామిక్ రిపబ్లిక్‌పై భారీ దాడులు చేస్తామని ఇజ్రాయిల్ బెదిరింపులకు పాల్పడితే అమెరికాను భాగస్వామిగా చూస్తామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘీ హెచ్చరించాడు. అక్టోబరు 1 న ఇరాన్ క్షిపణి బారేజీకి ప్రతీకారంగా వాషింగ్టన్ సన్నిహిత మిడిల్ ఈస్ట్ మిత్రుడు ఏమి చేయగలడు?, ఇజ్రాయిల్ 'వాస్తవానికి ఇరాన్‌కు ప్రతిస్పందిస్తుందా' అనే దానిపై 'మంచి అవగాహన' ఉందా అని శుక్రవారంబినాడు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌ను జర్నలిస్టులు అడిగినప్పుడు ఆయన 'అవును' అని బదులిచ్చాడు. కానీ మరిన్ని వివరాలను అందించడానికి నిరాకరించాడు. 'ఇజ్రాయిల్ ఇరాన్‌పై ఎలా, ఎప్పుడు దాడి చేస్తుంది?' అటువంటి మూర?త్వానికి మద్దతును అందించడం గురించి జ్ఞానం లేదా అవగాహన ఉన్న ఎవరైనా, ఏదైనా సాధ్యమయ్యే కారణానికి తార్కికంగా జవాబుదారీగా ఉండాలని ఆరాఘ్చి శనివారం ఎక్స్ కి నొక్కి చెప్పాడు'. ఇరాన్ విదేశాంగ మంత్రి తన సందేశంలో నేరుగా వాషింగ్టన్ పేరును ప్రస్తావించలేదు. కానీ అతని పోస్ట్‌లో ఇరాన్‌ను లక్ష్యంగా చేసుకునే ఇజ్రాయిల్ ప్రణాళికల గురించి తనకు తెలుసునని రాయిటర్స్ కథనాన్ని బైడెన్

- మిగతా 2లో..

## ఉపాధి నిధులతో కొయ్య బొమ్మల మొక్కల పెంపకం

### - అంకుడు, తెల్లపొణికి విరివిగా పెంచాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు



అమరావతి-సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ హస్తకళల విశిష్టతను తెలిపే ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలను రూపొందించే కళాకారులకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుభవార్త అందించారు. ఏటికొప్పాక బొమ్మల తయారీకి అంకుడు కర్ర, కొండపల్లి బొమ్మలకు అవసరమయ్యే తెల్లపొణికి కర్ర మొక్కలను విస్తారంగా పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మల తయారీదారులకు అవసరమయ్యే కర్ర లభ్యత కష్టంగా మారింది. ఆ చెట్ల మనుగడక్రమంగా క్షీణిస్తుండడంతో ఈ సమస్యను ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మల కళాకారులు ఇదివరకే పవన్ దృష్టికి తెచ్చారు. ఆయన స్పందించి ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా అంకుడు, తెల్లపొణికి చెట్లు పెంచాలని, ఇందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అటవీ ప్రాంతాల్లో, ఏటికొప్పాక, కొండపల్లి పరిసర ప్రాంతాల్లోనూ వాటి పెంపకంపై దృష్టి సారించాలన్నారు. ఈ మేరకు పంచాయతీరాజ్,

- మిగతా 2లో..

## దీపావళి నుంచే ఉచిత గ్యాస్

### ● సూపర్ సిక్స్‌లో పథకం అమలుకు ముహూర్తం ● తెల్లకార్డుదారుల్లో అర్హులందరికీ లబ్ధి ● సర్కారుపై ఏటా రూ.3 వేల కోట్లు భారం ● 23న కేబినెట్‌లో ఆమోదం: మంత్రి నాదెండ్ల మనోహర్

తెనాలి-సూర్య వాస్తవం



టీడీపీ కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ పథకాల్లో ఉచిత గ్యాస్ సిలిండర్ల స్కీమ్ అమలుకు ముహూర్తం ఫిక్సయింది. దీపావళి రోజున ఆ పథకాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రానున్న దీపావళి నుంచి తెల్లకార్డు దారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వనున్నట్లు రాష్ట్ర పౌరసఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదివారం వెల్లడించారు. గుంటూరు జిల్లా తెనాలిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సూపర్ సిక్స్‌లో కీలక హామీగా ఉన్న మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. దీనిపై ఈ నెల 23న జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదిస్తామన్నారు. విధి విధానాలను కూడా త్వరలో వెల్లడించనున్నట్టు చెప్పారు. దీపావళి నాటికి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందుతాయన్నారు. పండుగ రోజు పేదల జీవితాల్లో నిజమైన వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు తాపత్రయ పడుతున్నారని మనోహర్ అన్నారు. ఈ పథకాన్ని అమలు చేయడానికి ఏడాదికి రూ.3000 కోట్లు ఖర్చవుతుందని మంత్రి చెప్పారు. కేంద్రం సహకారంతో పథకాల

- మిగతా 2లో..

## ఢిల్లీలో భారీ పేలుడు

### - సీఆర్‌పీఎఫ్ పాఠశాల వెలుపల ఘటన - రంగంలోకి ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ



న్యూఢిల్లీ-సూర్య వాస్తవం

దేశ రాజధాని నగరం న్యూఢిల్లీలో ఆదివారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. కేంద్ర రిజర్వు పోలీసు బలగాలు (సీఆర్‌పీఎఫ్) రోహిణీ ప్రాంతంలో నిర్వహిస్తున్న పాఠశాల వెలుపల ఈ ఘటన చోటుచేసుకోవడంతో ఢిల్లీ ప్రజలు భయభ్రాంతులకు లోనయ్యారు. దేశ రాజధాని ప్రాంతం పరిధిలో శాంతిదభద్రతలను నేరుగా కేంద్ర హెూం శాఖయే పర్యవేక్షిస్తుంటుంది. ఏకంగా

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## భూమి, రైతుతోనే మానవాళి మనుగడ

ఉంగుటూరు-సూర్య వాస్తవం

ప్రకృతితోపాటు భూమిని కాపాడుకుంటూ, రైతును రక్షించుకుంటూ, పర్యావరణ హితానికి కృషిచేసినప్పుడే మానవజాతికి మనుగడ వుంటుందని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు స్పష్టంచేశారు. వ్యవసాయరంగంలో అధునాతన శాస్త్ర సాంకేతికతలను అందిపుచ్చుకునే విధంగా శాస్త్రవేత్తలు చొరవ తీసుకోవాలని, వివిధ రకాల సామాజిక మాధ్యమాల ద్వారా వ్యవసాయ పరిజ్ఞానాన్ని రైతులకు మరింత చేరువచేసి, నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు సాధించే దిశగా అన్నదాతలకు ప్రోత్సాహాన్నందించాలన్నారు. రైతునేస్తం 20వ వార్షికోత్సవం సందర్భంగా ముప్పవరపు ఫౌండేషన్, రైతునేస్తం సంయుక్త ఆధ్వర్యంలో ఆత్కూరు స్వర్ణభారత్‌ట్రస్ట (విజయవాడ చాప్టర్)లో జరిగిన రైతునేస్తం అవార్డుల ప్రదానోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ప్రఖ్యాత వ్యవసాయశాస్త్రవేత్త పద్మశ్రీ అవార్డుగ్రహీత స్వర్గీయ ఐవీ సుబ్బారావు పేరిట ఏర్పాటుచేసిన అవార్డులను వ్యవసాయ అనుబంధరంగాల్లో



- మిగతా 2లో..

# ఇజ్రాయిల్ దాడులపై అమెరికాకు ఇరాన్ హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)
ధ్రువీకరించాడు.

ఇరాన్‌పై సాధ్యమయ్యే దాడులకు ఇజ్రాయిల్ సన్నాహాలపై అత్యంత రహస్య గూఢచార నివేదికలు ఆన్‌లైన్‌లో లీక్ అయిన తర్వాత అమెరికా దర్యాప్తు ప్రారంభించిందని మూడు సమాచార వనరులను ఉటంకిస్తూ సీఎన్ఎన్ శనివారంనాడు రిపోర్ట్ చేసింది. శుక్రవారంనాడు టెలిగ్రామ్‌లో పోస్ట్ చేయబడిన రెండు పత్రాల్లో ఒకటి స్పష్టంగా పెంటగాన్ నేషనల్ జియోస్పేషియల్-ఇంటెలిజెన్స్ ఏజెన్సీచే తయారు చేయబడింది. ఇజ్రాయిల్ మిలిటరీ 'అక్టోబర్ 16న ఇరాన్‌పై దాడి కోసం దాదాపు కచ్చితంగా కీలకమైన సాయుధ సన్నాహాలు, రహస్య యూఏవీ కార్యకలాపాలను కొనసాగించింది' అని చెప్పింది.

రెండవ ఫైల్‌లో అక్టోబర్ 15, 16 తేదీల్లో ఇజ్రాయిలీ వైమానిక దళం నిర్వహించిన భారీ విన్యాసం గురించి వివరణ ఉంది. గత నెల్లో హమాస్, హిజ్‌బుల్లా నాయకులు, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ జనరల్ హత్యలకు ప్రతిస్పందనగా అక్టోబరు 1న ఇరాన్ ఇజ్రాయిల్‌పై దాదాపు 200 బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. అప్పటి నుంచి, ఇజ్రాయిల్ రక్షణ మంత్రి యోవ్ గల్లంట్ 'ప్రాణాంతకమైన, ఖచ్చితమైన, ఆశ్చర్యకరమైన' ప్రతీకారాన్ని అందిస్తానని బెదిరించాడు. అయితే కొంతమంది ఇజ్రాయిల్ అధికారులు అణు సౌకర్యాలతో సహా ఇరాన్ ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులకు పిలుపునిచ్చారు. ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం గురువారం మాట్లాడుతూ, 'మన జాతీయ ప్రయోజనాల ఆధారంగా' ప్రతీకార చర్యకు సంబంధించి దేశం 'చివరి నిర్ణయాలు' తీసుకుంటుందని అన్నాడు.

# ఉపాధి నిధులతో కొయ్య బొమ్మల మొక్కల పెంపకం

(మొదటి పేజీ తరువాయి)
గ్రామీణాభివృద్ధి కమిషనర్ కృష్ణతేజ చర్యలు తీసుకున్నారు. భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని కనీసం రెండు మూడు తరాలకు సరిపడా చెట్లను పెంచేందుకు గ్రామీణాభివృద్ధి శాఖ సన్నాహాలు ప్రారంభించింది. ఆయా మొక్కలను ఉపాధి హామీ పథకం నిధులతో పెంచాలని ఉత్తర్వులు జారీచేశారు. హస్త కళలను ప్రోత్సహించే దిశగా ఇప్పటికే పవన్ పలు చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర అతి?థులను గౌరవపూర్వకంగా సత్కరించే సందర్భంలో అందించే బహుమతులుగా ఆంధ్రప్రదేశ్ కళాకారులు తీర్చిదిద్దిన కళాకృతులనే ఇస్తున్నారు.

# దీపావళి నుంచే ఉచిత గ్యాస్

(మొదటి పేజీ తరువాయి)
అమలుకు ముందడుగు వేస్తామన్నారు. రాష్ట్రంలో 1.4 కోట్ల మంది తెల్ల రేషన్‌కార్డుదారుల్లో అర్హులందరికీ ఉచితంగా మూడు సిలెండర్లు అందిస్తామన్నారు. దీనికోసం హిందూస్తాన్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ గ్యాస్ కంపెనీలతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. కేంద్రం ఇస్తున్న సబ్సిడీకి తోడు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలుకు వారి సహకారం తీసుకోనున్నట్లు చెప్పారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో తామిచ్చిన హామీలు అమలు చేయడం కొంత ఇబ్బందిగా ఉన్నమాట నిజమేనని, దీనికితోడు గత ప్రభుత్వం చేసిన పాపాలనూ కడగాల్సి వస్తోందని విమర్శించారు. అయినా పథకాల అమలులో ఎక్కడా వెనక్కి తగ్గేది లేదన్నారు.

**రైతులకు జగన్ పెట్టిన బకాయిలూ చెల్లించాం**

పౌరసరఫరాల శాఖ ద్వారా గత ప్రభుత్వ కాలంలో రైతుల నుంచి కొన్న ధాన్యానికి డబ్బు చెల్లించలేదని, ఆ బకాయిలు రూ.1674కోట్లు తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత చెల్లించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పౌరసరఫరాల శాఖకు సరకులు అందించిన కంపెనీలకు సైతం జగన్ సర్కారులో బకాయిలు పేరబెట్టారని, ఆ అప్పులు కూడా తామే కడుతున్నామని మంత్రి చెప్పారు. పథకాల అమలుకు తీసుకొచ్చిన అప్పులు ఏ ప్రభుత్వం ఉన్నా చెల్లించడం సహజమేనని, అయితే, జగన్ సర్కారులో సొంత ఖజానా నింపుకొనేందుకు అమలు చేసిన పథకాల డబ్బులు కూడా చెల్లించాల్సి రావడం భారంగా మారిందని ఆయన అన్నారు. గతంలో మాదిరి కాకుండా తమ ప్రభుత్వంలో రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలను అందించేందుకు చిత్తశుద్ధితో ఉన్నామని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు. ఉచిత గ్యాస్ సిలెండర్ల ప?థకాన్ని ప్రతి మహిళ సంతోషపడేలా, చరిత్రలో నిలిచిపోయేలా అందిస్తామని ఆయన తెలిపారు.

# ఢిల్లీలో భారీ పేలుడు

(మొదటి పేజీ తరువాయి)
సీఆర్‌పీఎఫ్ పాఠశాల వద్దే దాడి చోటుచేసుకోవడంతో ఢిల్లీ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..ఈ ఘటనలో ప్రాణనష్టమేదీ సంభవించలేదు. పాఠశాల గోడ ధ్వంసమైంది. సమీపంలో పార్క్ చేసిన కార్లు, చుట్టపక్కల ఇండ్ల అద్దాలు పగిలిపోయాయి. దుకాణాల సైన్ బోర్డులు దెబ్బతిన్నాయి. స్థానికులు పేలుడు దశ్యాలను ఫోన్లలో రికార్డు చేశారు. పేలుడు ధాటికి ఆ ప్రాంతంలో దట్టమైన పొగ వ్యాపించిందని వారు తెలిపారు. పేలుడుపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఆ తర్వాత ఫోరెన్సిక్ బందాలు, క్రైమ్, బాంబు డిస్పోజల్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఫోరెన్సిక్ నిపుణులు పాఠశాల గోడ వద్ద తెల్లని పౌడర్ గుర్తించారు. దాన్ని పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించారు. దానితో పాటు పాఠశాల సమీపంలోని మట్టి నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించినట్లు అధికారులు చెప్పారు. ఎవరైనా దాడికి పాల్పడ్డారా లేదా భూగర్భ మురుగునీటి లైన్‌లోని వాయువు- పేలుడుకు కారణమైందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఘటనా స్థలంలోని సిసిటివి ఫుటేజీని పరిశీలిస్తున్నట్టు తెలిపారు.

# మతిస్థిమితం లేని మహిళకు సాయం



**రాయదుర్గం టౌన్-సూర్య వాస్తవం :** రాయదుర్గం పట్టణంలోని మారెమ్మ గుడి వెనక 21 వ వార్డులో గత కొద్దిరోజులుగా మతస్థిమితం లేక ఒక మహిళను కాలనీవాసులు మానవత దృక్పథంతో ఆమెకు అన్ని విధాలుగా చూసుకో అన్నారు . ఈ విషయాన్ని చేంజ్ ఫర్ సొసైటీ , సామాజిక సేవకులు ఎం నాదల్ కు కాలనీవాసులు సమాచారం అందించగా, వెంటనే స్పందించి నార్పల మండలం కూరగానపల్లి చెన్నకేశ్వర అనాధ రుద్రాశ్రమానికి సమాచారం అందించి ఆమెను వృద్ధాశ్రమానికి పంపించినట్లు కాలనీవాసులు చేంజ్ ఫర్ సొసైటీ టీం తెలియపరిచారు. ఈ సందర్భంగా సామాజిక సేవకులు ఎం నాదల్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మానవ దృక్పథంతో సేవలందించాలన్నారు. చెన్నకేశవనాధాశ్రమానికి మతిస్థిమితం లేని మహిళను ఆర్గనైజర్, కాలనీవాసుల,సహకారంతో అనాధ ఆశ్రమానికి పంపిస్తున్నామన్నారు. ఈమెకు అన్ని విధాలుగా చూసుకోవడానికి వృద్ధాశ్రమం సభ్యులు ముందుకు రావడం తో వారికి కృతజ్ఞతలు తెలిపారు. గత కొద్ది కాలం నుండి రాయదుర్గం పరిసరాలలో అభాగ్యులు అనాధలు నిస్సహాయంగా స్థితిలో ఉన్న వృద్ధులకు మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. మానవసేవే మాధవసేవగా ప్రతి మనిషి మెలగాలని సామాజిక కార్యకర్త నాదల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, పార్వతి, మంజునాథ్, భారతి, కాలనీవాసులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూమి, రైతుతోనే మానవాళి మనుగడ

(మొదటి పేజీ తరువాయి)
విశేష ప్రతిభ కనబరిచిన పలువురు రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతుసాధికారసంస్థకు జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేయడంతోపాటు ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన 20మంది ప్రకృతి వ్యవసాయ రైతులను సతీసమేతంగా ఘనంగా సత్కరించి పురస్కారాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కరోనా సమయంలో అన్ని రంగాలు స్తంభించినా, రైతన్నల కాడీ, మేడీ మాత్రమే పనిచేశాయనీ.. మనల్ని రక్షించేది వ్యవసాయం మాత్రమేనని రుజువైందని గుర్తుచేశారు. చదువుకున్న యువత పల్లెబాట పట్టాలన్న ఆయన యువతరం రాకతో వ్యవసాయరంగం అద్భుతాలు సాధిస్తుందన్నారు. గత 20ఏళ్లుగా 'రైతునేస్తం మాసపత్రిక' ద్వారా వ్యవసాయరంగంలో అన్నదాతకు చేదోడుగా నిలవడమేగాక, ఏటా పోత్రాహక అవార్డుల కార్యక్రమాలు, 500పైగా సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటుచేసి లక్షలాదిమంది రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలమీద అవగాహన కల్పించేందుకు రైతునేస్తం ఎడిటర్ వేంకటేశ్వరరావు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చెక్కభజనతో అందరినీ ఆకట్టుకున్న బాపట్ల జిల్లా మార్టూరు మండలం కొలలపూడి భజన బృందాన్ని ప్రత్యేకంగా అభినందించి రూ. లక్ష బహుమానం అందజేశారు. 'రైతునేస్తం' 20 ఏళ్లపండుగ పురస్కరించుకుని తీసుకువచ్చిన ఆరు పుస్తకాలను ఆవిష్కరించారు.దరైతునేస్తం సంపాదకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత యడ్లపల్లి వేంకటేశ్వరరావు మాట్లాడుతూ, గత 11సంవత్సరాలుగా రైతునేస్తం పత్రిక పురస్కారాల ప్రదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దలు వెంకయ్యనాయుడు రావటం సంస్థ పూర్వజన్మ సుకృతమన్నారు. పల్లెల ప్రగతికి ప్రకృతి వ్యవసాయం దారిలో రైతులు సాగాలని, ఉత్పత్తుల మార్కెటింగ్‌కోసం కూడా మావంతు కృషిచేస్తామని చెప్పారు. రాష్ట్ర రైతుసాధికార సంస్థ పక్షాన జీవన సాఫల్యపురస్కారం అందుకున్న సంస్థ వైస్‌చైర్మన్ టి.విజయకుమార్ మాట్లాడుతూ, ప్రగతికి ప్రకృతి వ్యవసాయమే శరణ్యమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన స్ఫూర్తితో మనరైతులు ఇతర దేశాలలో ప్రకృతి వ్యవసాయం మీద శిక్షణ, అవగాహన కల్పించే స్థాయికి ఎదగటం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో స్వర్ణభారత్‌ట్రస్ట్ చైర్మన్ కామినేని శ్రీనివాస్, ట్రస్ట్ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## పూజ కార్యక్రమంకు హాజరైన మన్నే సుబ్బారెడ్డి



**డోన్ (సూర్య వాస్తవం ):** నంద్యాల జిల్లా రైతు కమిటీ కార్యదర్శి ప్యాపిలి మండలం జలదుర్గం విష్ణు మరియు ధర్మవరం వెంగళ్ రెడ్డి అహ్వానము మేరకు ఆదివారం రోజున మద్దిలేటి స్వామి దేవస్థానం నందు పూజ కార్యక్రమంకు హాజరై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి.

## ఆహార పదార్థాల్లో కల్తీలకు పాల్పడితే సహించేది లేదు



**హిందూపురం టౌన్ అక్టోబర్ 20 (సూర్య వాస్తవం) :** వ్యాపారులు ఎక్కువ ధనార్ధన కోసం ఆహార పదార్థాల్లో కల్తీలకు పాల్పడితే సహించేది లేదని ఆహార భద్రత అధికారిణి తస్లీం అన్నారు. పట్టణంలో ఆహార భద్రత అధికారిణి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ధనలక్ష్మి రోడ్డులో ఓ షాపులో ఆహార పదార్థాలను పరిశీలన చేశారు. తయారీ తేదీ లేని కారం పూసిన వేరు శెనక్కాల పాకెట్ ను సీజ్ చేశారు, అదే విధంగా వివిధ పేర్లతో తయారు చేసిన మిఠాయిలను పరిశీలన చేసి తయారీ తేదీ తో పాటు ఎన్ని రోజుల వరకు మిఠాయి తినాలి అని ముద్రించిన వాటిని విక్రయించాలని వ్యాపారికి సూచించారు. కాలం ముగిసిన ఆహార పదార్థాలనుసైతం విక్రయించడానికి దుకాణంలో ఉంచారు. వాటిని సైతం సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంతమంది వ్యాపారులు ధనార్చన కోసం ప్రజలు తినే ఆహార పదార్థాలను కల్తీ చేస్తున్నారని, కల్తీలకు పాల్పడితే సహించే ప్రసక్తి లేదన్నారు. ప్రస్తుతం మార్కెట్ లో లభ్యమయ్యే ఆహార పదార్థాలపై కంపెనీ పేరుతో పాటు ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ అనుమతులు సైతం ఉన్నాయి. అయితే తయారీ తేదీ, గడువు ముద్రించడం లేదని. ముద్రించకపోతే కేసులు నమోదు చేస్తామన్నారు. కాలం చెల్లిన ఆహార పదార్థాలను దుకాణంలో పెట్టుకుని వాటిని విక్రయిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. కల్తీ ఆహార పదార్థాలను ఎవరు విక్రయించినప్పటికీ వారిపై ఆహార భద్రత చట్టం మేరకు కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

## బీజేపీలో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు




**హిందూపురం టౌన్ అక్టోబర్ 20 (సూర్య వాస్తవం)** హిందూపురం ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మానేపల్లి ఆదిమూర్తి మంత్రి సత్య కుమార్ సమక్షంలో బిజెపిలో చేరారు గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అనేక పార్టీ పదవులు పొంది కాంగ్రెస్ పార్టీ పెద్దలు రఘువీరారెడ్డి నుండి జైపాల్ రెడ్డి మాజీ ముఖ్య మంత్రులు రోశయ్య నేదురుపల్లి జనార్దన్ రెడ్డి చెన్నారెడ్డి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రెడ్డిలతో ఆదిమూర్తికి మంచి స్నేహానుబంధం ఉండేది కాంగ్రెస్ పార్టీ బలోపేతం తో పాటు ప్రజాభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తూ మంచి రాజకీయ సౌమ్యుడిగా గుర్తింపు పొందాడు అయితే రాష్ట్రం విభజన అనంతరం కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓటమి చెందడంతో ఆయన కూడా రాజకీయాలకు కాస్త దూరంగా ఉన్నారు అయితే కేంద్రంలో మూడుసార్లు ప్రధానమంత్రి పదవి అధిరోహించిన నరేంద్ర మోడీ సిద్ధాంతాలు బిజెపి యొక్క గుణగణాలు నచ్చి కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలోకి చేరారు శనివారం బిజెపికి చెందిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు మంత్రి సత్య కుమార్ మానేపల్లి ఆదిమూర్తికి బిజెపి కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు బిజెపి సిద్ధాంతాలకు అనుగుణంగా బిజెపి నాయకుల ఆశయ సాధన కోసం పార్టీ బలోపేతం తో పాటు ప్రజాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మానేపల్లి ఆదిమూర్తి తెలిపారు.

## నట్టల నివారణపై అవగాహన




**హిందూపురం రూరల్. అక్టోబర్ 20 (సూర్య వాస్తవం)** స్థానిక బేవినహళ్లి గ్రామ పంచాయతీ నక్కల పల్లి పశు సంవర్తక శాఖ రైతు సేవా కేంద్రం లో శనివారం, గొర్రెలు మరియు మేకల పెంపకం యాజమాన్యంకు నట్టల నివారణ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఈ ఆనంద పంచాయతీ కార్యదర్శి దీపక్ కుమార్. ఏం పీ టీ సీ అశ్విని నాగరాజు వార్డు సభ్యులు నాయకులు హాజరైనారు. పశు సహాయ సంచాలకులు డాక్టర్. సోమ నాథ మరియు పశు వైద్యాధికారి డాక్టర్ దీపిక ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రం సహాయకులు షైక్ అబ్దుల్ రహీం మాట్లాడుతూ పంచాయతీలో 1500 గొర్రెలు మేకలు మరియు 320 పాడి పశువులు ఉన్నాయని, విపరీతవర్షాల వలన మొలసిన పచ్చగడ్డి మేయుటవలన కలుగు నష్టాలు మరియు నట్టల నివారణ మందు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు

## నూతన లయన్స్ క్లబ్ కమిటీ ఎన్నిక



**పామిడి (సూర్య వాస్తవం ):** గుత్తి కోట లయన్స్ క్లబ్ నూతన కమిటీ నీ గుత్తి పట్టణంలోని స్థానిక విరుపాక్ష రెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం జిల్లా ఇంచార్జ్ గౌతమ్ ప్రకటించారు. గుత్తి లయన్స్ క్లబ్ అధ్యక్షులు టి. శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అథితులుగా గుత్తి సీనియర్ సివిల్ జడ్జి విశ్వనాథ ఆచారి, పెరుమాళ్ళ జీవానంద రెడ్డి,జిల్లా వైద్యారోగ్య అధికారి ఈ. బి. దేవి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా పెరుమాళ్ళ జీవానంద రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ కి అభినందనలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ మంచి చేయాలనే సేవాభావంతో మెలగాలని లయన్స్ క్లబ్ కు మంచి పేరు తీసుకురావాలని తెలియజేసారు. యాచకులకు వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి కోట లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి సి వెంకప్ప,వైస్ ప్రెసెడెంట్లుగా సి. వెంకటేశ్వర్ రెడ్డి, గోపాల్, సెక్రటరీ ఎస్. మహబూబ్ భాష, ట్రెజరర్ జి. శ్రీనివాసులు, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ వై. హనుమేష్ రెడ్డి, మెంబర్ షిప్ చైర్ పర్సన్ కే. వారీస్ హుస్సేన్ అలీ, క్లబ్ కోఆర్డినేటర్ పి. అనిల్ కుమార్, సర్వీస్ ఛైర్పర్సన్ యం. శంకరన్నారాయణ గుప్తా, మార్కెటింగ్ చైర్ పర్సన్ పి. నవీన్ కుమార్, బోర్డు డైరెక్టర్లుగా శ్రీకరం రవి,వి. నాగేంద్ర, బి. సత్య, కే. హేమలత, ఏ. పులి కొండ, అశ్వ నాగప్ప, బి. మురళి మోహన్ రెడ్డి, బసిరెడ్డి పుల్లారెడ్డి, బి. వెంకటరాముడు, ఆర్. రంగస్వామి, మెంబర్లుగా యం. వెంకటరాముడు, సుకుర్, యం రామకృష్ణ, బి. పాపన్న, కె నాగరాజు, ఎస్. కుళ్లాయప్ప, ఎస్. కిష్టప్ప డి. రమేష్ రెడ్డి లు ఎన్నికయ్యారు.. ఈ కార్యక్రమంలో మల్టీపుల్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నాగేశ్వరావు, డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ డాక్టర్ యం. విరుపాక్ష రెడ్డి,సి. రమేష్ నాథ రెడ్డి, గుత్తి లయన్స్ క్లబ్ ట్రెజరర్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అనంత రూరల్ మండలం సిఐగా శేఖర్



**అనంతపురం-సూర్య వాస్తవం:** అనంత రూరల్ మండలం నూతన సీఐ గా అన్నమయ్య జిల్లాలో విధులు నిర్వహిస్తున్న యన్. శేఖర్ ను బదిలీ చేయడంతో ఆయన ఆదివారం రూరల్ మండలం సిఐగా బాధ్యతలు స్వీకరించారు.

## సీఎం సహాయనిధికి రూ.32 లక్షల చెక్కు



**డోన్-సూర్య వాస్తవం:** డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి టిడిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుని కలిసి, విజయ వాడ వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయనిధికి రూ. 32,00,000/- చెక్కును అందజేసిన గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్కసాగరం లక్ష్మి రెడ్డి మరియు యువనేత కోట్ల రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. విజయవాడ వరద ముంపు బాధితులకు సమయంలో సుమారు 12 లక్షల విలువ చేసే 2500 నిత్యవసర కిట్లను పంపిణీ చేశారు

## పందికోన గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**పత్తికొండ టౌన్-సూర్య వాస్తవం:** పందికోన గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో సర్పంచ్ చెన్నమ్మ నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినటువంటి నాలుగు నెలల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల కొరకు చేస్తున్నటువంటి పల్లె పండగ కార్యక్రమంలో పందికోన గ్రామంలోని సమస్యలు తీర్చుటకు సర్పంచ్ చొరవతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నేడు పల్లె పండుగ కార్యక్రమంలో ఎన్ఆర్జిఎస్ అధికారులు పంచాయతీ సెక్రెటరీ వారి పలు సంక్షేమ కార్యక్రమాల కొరకు పందికోన గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్జిఎస్ అధికారి జిలాని, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, కడవల సుధాకర్, బలరాముడు, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సదస్సును జయప్రదం చేయండి



**పత్తికొండ టౌన్-సూర్య వాస్తవం:** పత్తికొండ చదువుల రామయ్య భవనం లో 23న జరుగు కర్నూలు జిల్లా ప్రథమ సదస్సును జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తుదారుల సమాఖ్య కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి కారన్న మాట్లాడుతూ సమాజ అవసరాలు తీర్చడానికి వృత్తుల విభజన జరిగినా నాటినుండి తరతరాలుగా రజక వృత్తుదారులు వృత్తిని కొనసాగిస్తూ మానవుడు పుట్టుక నుండి మరణం వరకు అన్ని శుభ అశుభ కార్యాలలో తీర్చుకోలేరని హర్షం వ్యక్తం చేశారు . రజక వృత్తిదారులసమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి పెద్దయ్య ... మాట్లాడుతూ గ్రామాలలో పట్టణ ప్రాంతాలలో రజక వృత్తిని అవసరమైన చాకిరేవులను నీటి సేకరణ దోబీ ఘాట్లు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమైక్య హనుమంతు ,వీరేష్, రాజప్ప, రంగడు తదితరులు పాల్గొన్నారు.

## పొలిట్ బ్యూరో సభ్యులు జనార్ధన్‌ను కలిసిన మన్నే సుబ్బారెడ్డి



**డోన్-సూర్య వాస్తవం:** శనివారం రోజున టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు టీ డి జనార్ధన్ నీ హైదరాబాద్ లో వారి కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి, శాలువాతో సత్కరించారు. అదేవిధంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఇంటింటికీ చెత్తడబ్బాల వితరణ



**డోన్-సూర్య వాస్తవం:** శనివారం రోజున డోన్ మండలం కమలాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ రేగటి అర్జున్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి ఒక డస్ట్ పిన్ ఇవ్వడం జరిగింది ప్రతి ఒక్కరూ చెత్తను పిన్నులో వేసి ఉదయాన్నే పారిశుద్ధ్య కార్మికుడు వారి బండిలో వేయవలెనని చెత్త లేని స్వచ్ఛత గ్రామంగా చేయాలనిమన కమలాపురం గ్రామ సర్పంచ్ రేగటి అర్జున్ రెడ్డి ఇంటింటికి డస్ట్ బిన్ లు ఇవ్వడం జరిగింది.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

## సంపాదకీయం

### అమెరికా డ్రామా...

# కెనడా ఓవరాక్షన్

భారత్.. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ కలవరిస్తున్న పేరు. ఒక విధంగా, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అత్యంత వేగంగా పరుగులు పెడుతున్న దేశం కూడా భారతదేశమే. ప్రపంచ ఉద్రిక్తతల మధ్య శాంతి జెండాను పట్టుకొని, సగర్వంగా ముందుకు నడుస్తున్న దేశం. అంతర్జాతీయ వేదికలపై అగ్రదేశాలతో సమానమైన స్థానాన్ని దక్కించుకుంటున్న దేశం. అయితే, ఈ సామర్థ్యమే పాశ్చాత్య దేశాలను భయపెడుతుందా..? అందుకే, భారత్‌పై నిందారోపణలు చేస్తున్నారా..? మొన్నటి వరకూ కెనడా, భారత్‌లకే పరిమితమైన వివాదంలో ఇటీవల అమెరికా కాలుపెట్టింది. ఒక విధంగా, కెనడాకు, భారత్‌కు మధ్య పుల్ల పెట్టింది అమెరికానే అనే వాదనలూ ఉన్నాయి. ఇప్పుడు చూస్తే, బ్రిటన్ కూడా తగుదునమ్మా అని తల దూర్చడానికి వచ్చింది. దీనికి తోడు.. తాజాగా ఫారిన్ ఇంటర్‌ఫరెన్స్ కమిషన్ ముందు కెనడా ప్రధాని ట్రూడో విచిత్రమైన వాదన చేశాడు. చైనా, రష్యా బ్రాకెట్‌లో ఇండియాను దూర్చడానికి తెగ ప్రయత్నించాడు. అందుకే.. కాస్త లోతుగా వెళ్లి ఆలోచిస్తే చాలా అనుమానాలు కలుగుతున్నాయి. ఒక వైపు కెనడా ఓవరాక్షన్ చేస్తుంటే.. మరోవైపు, అమెరికా డ్రామాలు స్పష్టంగానే తెలుస్తున్నాయి. ఇప్పుడిక, యూరప్ కూడా ఇండియాపై ఆరోపణలు చేయడానికి రెడీ అవుతోంది. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే.. ఇదేదో కావాలని చేస్తున్న ప్రచారంలా కనిపిస్తోంది. భారత్‌ను టార్గెట్ చేస్తూ ఏదో కుట్ర పన్నుతున్నారనే అనుమానం వస్తుంది. ఖలిస్థాన్ అనుకూల ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్‌ను భారతీయ ఏజెంట్లు చంపారనే ఆరోపణ వ్యవహారంలో ఫారిన్ ఇంటర్‌ఫరెన్స్ కమిషన్ ముందు కెనడా ప్రధాని ట్రూడో చాలా డ్రామా చేశాడు. సమాధానాలు వెతుక్కుంటూ.. తడబడుతూ.. మధ్య మధ్యలో చాలా గ్యాప్‌లు ఇచ్చిన ట్రూడో మాటతీరు చూస్తే, భారత్‌ను నిందించడానికి కష్టపడి కథలు అల్లినట్లు స్పష్టంగా అర్థమయ్యింది. అక్టోబర్ 16న, ఫారిన్ ఇంటర్‌ఫరెన్స్ కమిషన్ ముందు కెనడా ప్రజాస్వామ్యంలో విదేశీ జోక్యం గురించి కెనడా ప్రధాని ట్రూడో దాదాపు 6 గంటల పాటు తన వాగ్మూలాన్ని ఇచ్చారు. ఇందులో భాగంగా.. నిజ్జర్ హత్య కేసులో భారత ఏజెన్సీ ప్రమేయానికి సంబంధించి తన వద్ద ఎలాంటి 'రుజువు చేసే సాక్ష్యం' లేదని వెల్లడించాడు. అయితే గత సంవత్సర మొదటి సారి చేసిన ఆరోపణల నాటికే తన వద్ద ఇంటెలిజెన్స్ రిపోర్ట్ ఉందని వెల్లడించిన ట్రూడో ఇప్పుడు మాట మార్చి.. భారత్‌తో కెనడా ఎలాంటి సాక్ష్యాధారాలను పంచుకోలేదని ఒప్పుకున్నాడు. కేవలం భారత్‌తో కలిసి పని చేయడానికి మాత్రమే ప్రయత్నించాననీ.. కానీ, భారత్ రుజువు కావాలని డిమాండ్ చేస్తూనే ఉందని వెల్లడించాడు. భారత్‌పై అనుమానానికి వివరణ ఇస్తూ.. "మీ భద్రతా ఏజెన్సీలోనే రుజువు ఉందనీ.. మీరే రుజువు కనిపెట్టాలని" భారత్‌తో చెప్పినట్లు ఫారిన్ ఇంటర్‌ఫరెన్స్ కమిషన్ ముందు ట్రూడో వ్యాఖ్యానించారు. "కెనడా సార్వభౌమాధికారాన్ని భారత్ ఉల్లంఘించిందనీ.. కెనడా పౌరులకు ఉండే భావ ప్రకటన స్వేచ్ఛను నేరంగా చూపుతుందని" అవహేళనగా మాట్లాడారు. నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వం సాక్ష్యాన్ని చూపించమని అడగుతుంటే? కెనడాలోని భారత వేర్పాటువాదుల భావ ప్రకటనా స్వేచ్ఛను సమర్థిస్తూ ప్రధాని ట్రూడో విచిత్ర వాదన చేశారు. అయితే, ట్రూడో వాగ్మూలాన్ని బట్టి ఒకటి స్పష్టంగా అర్థమవుతుంది. నిజ్జర్ హత్యలో భారత ఏజెన్సీల పాత్ర ఉందన్న ఆరోపణలో ఎలాంటి సాక్ష్యాలు కెనడా దగ్గర లేవని గత ఏడాదిగా భారత్ చేస్తున్న వాదనలు నిజమని తేలింది. నిజానికి, కెనడాలో ప్రజల మద్దతును కోల్పోతున్న ట్రూడో.. తన రాజకీయ ప్రయోజనాల కోసం? పదే పదే కెనడా సార్వభౌత్వం అనే పదాన్ని వాడుతూనే ఉన్నారు. అలాగే, భారత్ కెనడా ప్రభుత్వాన్ని, కెనడీయన్లను అవమాన పరిచిందటూ వ్యాఖ్యానించారు. "కెనడా సార్వభౌమాధికారంలో భారత్ జోక్యం చేసుకొని, చాలా భయంకరమైన తప్పు చేసిందనీ.. కెనడా దానికి స్పందించాల్సిన అవసరం ఉందంటూ" రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఇక, గతేడాది అమెరికా కూడా అమెరికాలో నివశిస్తున్న సిక్కు వేర్పాటు వాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్‌ను హత్య చేయాలని భారత్ ఏజెన్సీ స్కెచ్ వేసిందని ఆరోపించింది. దీనిపై ఇప్పటికీ వాదోపవాదాలు జరుగుతూనే ఉన్నాయి. నిజానికి, కెనడా ఇంత దురుసుగా ప్రవర్తించడం వెనుక అమెరికా హస్తం ఉందనే అనుమానాలు కూడా లేకపోలేదు. ఒక విధంగా ఆలోచిస్తే.. కెనడాకు, భారత్‌కు మధ్య వివాదం రేగడానికి అమెరికానే కారణమనే వాదనలు గతంలోనే వినిపించాయి. కెనడాకు చెందిన సిక్కు వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య తర్వాత యునైటెడ్ స్టేట్స్‌లోని గూఢచారి సంస్థలు కెనడాకు సమాచారం అందించాయి. హత్యలో భారతదేశ ప్రమేయం ఉందని కెనడా నిర్ధారించుకుందని" పాశ్చాత్య మిత్రరాజ్యాల అధికారులు వెల్లడించినట్లు గతేడాది న్యూయార్క్ టైమ్స్ నివేదించింది. అయితే, కెనడా "అత్యంత ఖచ్చితమైన గూఢచారాన్ని" అభివృద్ధి చేసుకొని, ఆ తర్వాతే ప్రధాని ట్రూడో, భారత్‌ను దోషిని చేసి మాట్లాడాడని కెనడా అధికారులు తెలిపారు. కానీ, కెనడాలోని యునైటెడ్ స్టేట్స్ రాయబారి డేవిడ్ కోహెన్ ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో? నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందని ట్రూడో చేసిన బహిరంగ ఆరోపణ వెనుక "ఫైవ్ ఐస్ భాగస్వాముల మధ్య షేర్డ్ ఇంటెలిజెన్స్" ఉందని వెల్లడించారు. ఈ ఐదు దేశాల షేర్డ్ ఇంటెలిజెన్స్‌లో అమెరికా ప్రధాన హస్తంగా పనిచేస్తుంది. నిజానికి ఈ ఫైవ్ ఐస్ అలయెన్స్ అనేది ఒకటుందని బయట ప్రపంచానికి తెలియకపోవడం విశేషం. భారత్, కెనడాల మధ్య గతేడాది దౌత్యపరమైన ఉద్రిక్తతల తర్వాత మాత్రమే.. మొదటిసారిగా యునైటెడ్ స్టేట్స్ అధికారికంగా ఈ "ఫైవ్ ఐస్ భాగస్వాముల మధ్య ఉన్న షేర్డ్ ఇంటెలిజెన్స్" ఉందని ధృవీకరించింది. ఇదే నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వ ప్రమేయం గురించి కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడోకు తెలియజేసింది. తాజా వాగ్మూలంలో కూడా ప్రధాని ట్రూడో దీన్ని అంగీకరించారు. ఫైవ్ ఐస్ ఇంటిలిజెన్స్ ఇచ్చిన సమాచారంతోనే తాను భారత్‌ను అనుమానించినట్లు వెల్లడించారు. ఇక, ఈ ఆరోపణల నేపథ్యంలో.. గతేడాది సెప్టెంబర్ నెలలో, అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ జె. బ్లింకెన్ కెనడియన్ దర్యాప్తుకు సహకరించాలని భారతదేశానికి విజ్ఞప్తి చేశాడు. ఈ వ్యాఖ్యలు చేస్తూనే, అమెరికాకు భారతదేశానికి మధ్య ఎటువంటి దౌత్యపరమైన ఇబ్బందులూ రాకుండా ఉండటానికి కూడా తీవ్రంగా ప్రయత్నించాడు. ఎందుకంటే, అమెరికా బద్ధ శత్రువైన చైనాకు చెక్ పెట్టడానికి భారత్‌ను వాడుకోవడం అమెరికాకు అత్యవసరం. అందుకే, భారత్‌ను సన్నిహిత భాగస్వామిగా కోరుకుంటున్న అమెరికా? వెనక నుండే పావులు కదిపింది. ఇక, ఇప్పుడు ఈ డ్రామాలో యూనైటెడ్ కింగ్‌డమ్ కూడా కొత్తగా చేరింది. భారత్‌కు వ్యతిరేకంగా మాట్లాడటానికి నాకు కూడా కొన్ని డైలాగులు ఇచ్చారు అన్నట్లు తన పాత్రను పోషిస్తుంది. అక్టోబర్ 16న, యూకే 'ఫారిన్, కామన్వెల్త్ డెవలప్‌మెంట్ ఆఫీస్-ఈఅఆ'.. కెనడా, భారత్ మధ్య నడుస్తున్న దౌత్య వివాదంలో కెనడాకు మద్దతుగా ప్రకటన విడుదల చేసింది. "కెనడా చట్టపరమైన ప్రక్రియలో భారత్ సహకరించాలనీ.. ఈ దౌత్య సమస్యలో తదుపరి దశ భారత్ నుండి రావాల్సిన సహకారమేనని" పేర్కొంది. అలాగే, కెనడా న్యాయవ్యవస్థపై యూకేకి పూర్తి విశ్వాసం ఉందనీ.. కెనడా సార్వభౌమాధికారం, చట్టాన్ని గౌరవించడం చాలా అవసరం' అని వకాల్తా పుచ్చుకుంది. అయితే, ఇటీవల, కెనడా నుండి భారత్ తన హైకమిషనర్ సంజయ్ వర్మతో పాటు మరో ఐదుగురు దౌత్యవేత్తలను ఉపసంహరించుకోవడం.. భారతదేశం నుండి తాత్కాలిక హైకమిషనర్‌తో సహా ఆరుగురు కెనడా దౌత్యవేత్తలను భారత్ బహిష్కరించిన తర్వాత ఈ దౌత్యపరమైన వివాదంలో యూకే జోక్యం చేసుకుంది.

# లోకేష్ 2.0

విజయవాడ-సూర్య వాస్తవం



ఒక రాజకీయ నాయకుడికి అంశాల మీద పట్టు ఉండాలి. ప్రజా సమస్యల మీద అవగాహన ఉండాలి. వాటన్నింటికి నుంచి రాజకీయ చతురత ఉండాలి. ఇలాంటప్పుడే ఆ రాజకీయ నాయకుడు లోని అసలు కోణం ప్రజల్లోకి వెళ్తుంది. అలాంటి సందర్భం నారా లోకేష్ నుంచి ఆవిష్కృతమైంది. ఇటీవల పలు జాతీయ మీడియా సంస్థలు నారా లోకేష్ ను ఇంటర్వ్యూ చేశాయి. ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహించాయి. సహజంగానే ఒక రాజకీయ నాయకుడికి చిరాకు పెట్టే ప్రశ్నలు వేయడానికి పాత్రికేయులు ఎప్పుడూ ముందుంటారు.. దానికి జాతీయ మీడియా మినహాయింపు కాదు.. ప్రఖ్యాత ఎన్డీటీవీ, టైమ్స్ నౌ వంటి చానల్స్ రాహుల్ గాంధీ.. అఖిలేష్ యాదవ్ ను ఉద్దేశించి ప్రశ్నలు అడిగితే.. దానికి లోకేష్ వ్యూహ చతురతతో కూడిన సమాధానాలు ఇచ్చారు." రాహుల్ గాంధీని పాదయాత్ర మార్చింది. దానిని నిన్ను నమ్ముతున్నాను. ఆయనలో నేను కొన్ని అంగీకరించని విధానాలు కూడా ఉన్నాయి.. భారత్ అంటే సంక్షేమ మాత్రమే కాదు. సంక్షేమాన్ని, అభివృద్ధిని ఏకీకృతం చేయాల్సిన అవసరం ఉంది. వారిది స్థాయి దాటిపోయిన సంక్షేమం.. అలాంటప్పుడు హామీలు ఇచ్చే సమయంలో కొంచెం జాగ్రత్తగా ఉండాలి.. రాహుల్ గాంధీకి దేశాన్ని నడిపించే సామర్థ్యం ఉందా? లేదా? అనే ప్రశ్నలకు కాలం సమాధానం చెబుతుంది.. ఇక ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి అఖిలేష్ యాదవ్ ఎంతో కొంత మేలు చేశారు. ఆయన తదుపరికాలానికి ముఖ్యమంత్రి అవుతారా? ప్రతిపక్షానికి పరిమితం అవుతారా? అనే ప్రశ్నలకు త్వరలోనే సమాధానం లభిస్తుంది. మమతా బెనర్జీ అంటే నాకు గౌరవం. ఒక స్త్రీ మూర్తిగా ఆమెను గౌరవిస్తాను. కాకపోతే ఇటీవల బెంగాల్ రాష్ట్రంలో చోటు చేసుకున్న సంఘటనలు ఒకింత ఆమెకు కష్టకాలం.. త్వరలోనే వాటి నుంచి ఆమె బయటపడతారని నమ్మకం ఉందని" నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రస్తుతం నారా లోకేష్ ఎన్డీఏ కూటమిలో ఉన్నారు. జాతీయ మీడియా ప్రముఖంగా ఇండియా కూటమిలోని నాయకుల లోపాలను ప్రశ్నిస్తూ లోకేష్ ఎదుట ప్రశ్నలు సంధించింది. దీనికి నారా లోకేష్ ఒక రాజకీయ నాయకుడిలాగా స్పందించలేదు. ఆకాశం దొరికింది కదా అని విమర్శలు చేయలేదు. ఒక హుందాతనాన్ని ప్రదర్శించారు. నేర్పరితనాన్ని అవలంబించారు. అందువల్లే జాతీయ మీడియా సైతం ఆయనకు సలాం చేసింది. ఇక చివరిగా నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు సంబంధించి ప్రశ్న ఎదురైనప్పుడు.. లోకేష్ భావోద్వేగానికి గురయ్యారు.." అది నాకు కష్టకాలం. మా కుటుంబానికి విచారకరమైన సమయం. పార్టీ కూడా ఇబ్బంది పడే సందర్భం. అలాంటి సమయంలో మాకు దేశం నుంచి స్పందన లభించింది. హైదరాబాదులో ప్రజలు కృతజ్ఞతలు చూపించారు. వేలాది మంది ఐటి ఉద్యోగులు ఆయనకు బాసటగా నిలిచారు. చివరికి న్యాయం గెలిచింది. జైల్లో ఉన్నప్పుడు చంద్రబాబు గారిని చూసిన తర్వాత నేను జీర్ణించుకోలేకపోయాను. అంతకుముందు నేను ఎప్పుడు ఎవరినీ జైల్లో వెళ్లి కలవలేదు. తొలిసారి చంద్రబాబును జైల్లో కలిశాను.. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు రాజమండ్రి జైలును అభివృద్ధి చేశారు. ఆయనను కలవడానికి వెళ్ళినప్పుడు అక్కడి అధికారులు ఆ విషయాన్ని చెప్పారు. ఇక ప్రతీకార రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదు.. ప్రజలు మాకు ఓటు వేసింది ప్రతీకారం తీర్చుకోమని కాదు.. రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచాలని.. అదే విధానాన్ని మీకు కొనసాగిస్తాం. రెడ్ బుక్ ట్రాప్ లో ప్రతిపక్షాలు ఉన్నాయి. తప్పు చేస్తే కచ్చితంగా శిక్ష పడుతుంది. అందులో ఎటువంటి అనుమానం లేదని" లోకేష్ వ్యాఖ్యానించడం పార్టీ వర్గాల్లో భరోసా నింపుతోంది. మొత్తంగా పాదయాత్ర ద్వారా మరింత పరిపక్వత సాధించిన నారా లోకేష్ 2.0 ను పార్టీ భవిష్యత్తు ఆశాకిరణం లాగా ఆవిర్భవించేలా చేస్తోంది.

# విశాఖలో భరత్ ఆధిపత్యం....

## గంటాకు చెక్ పెట్టే యత్నం

విశాఖపట్టణం-సూర్య వాస్తవం



ఆంధ్రప్రదేశ్ లో విశాఖ నగరానికి ఓ ప్రత్యేక స్థానం ఉంది. రాష్ట్రంలో అభివృద్ధి చెందిన అతిపెద్ద మహా నగరంగా గుర్తింపు పొందింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో జిల్లాల పునర్విభజన జరిగినప్పుడు విశాఖ లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ అసెంబ్లీ సెగ్మెంట్లతో ప్రత్యేక జిల్లాగా ఏర్పాటైంది. ఆ సాగర తీర నగరాన్ని ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌గా ప్రకటించిన జగన్.. మరో సారి అధికారంలోకి వస్తే అక్కడ నుంచి పాలన సాగించాలని భావించారు. అక్కడ నివాసానికి రుషికొండపై అధునాత ప్యాలెస్ కూడా కట్టుకున్నారు. అయితే వైసీపీ ఆశలు గల్లంతై కూటమి అద్భుత విజయం సాధించింది. విశాఖ ఎంపీ సీటు సహా ఎమ్మెల్యేలుగా కూడా కూటమి అభ్యర్థులే విజయం సాధించారు. అలాంటి విశాఖపట్నం జిల్లాకు మంత్రి పదవి దక్కకపోవడం చర్చనీయాంశంగా మారింది. కూటమి ప్రభుత్వ ఏర్పాటు సమయంలో విశాఖ జిల్లా నుంచి సీనియర్ ఎమ్మెల్యేల పేర్లు ఫోకస్ అయినప్పటికీ.. ఎవరికీ కేబినెట్ బెర్త్ దక్కలేదు. టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు అక్కడ నుంచి విజయం సాధించారు .. వారెవరెరికీ మంత్రి పదవులు దక్కకపోవడంతో విశాఖపట్నం ఎంపీగా గెలిచిన మతుకుమిల్లి భరత్ ఇప్పుడు కూటమి సర్కారులో హైలెట్ అవుతూ అందరికీ అందుబాటులో ఉండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎంపీ భరత్ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు స్వయానా అల్లుడు. బాలయ్య చిన్న కుమార్తె తెజస్వినిని భరత్ వివాహం చేసుకున్నారు. అలా ఏపీ మంత్రి నారా లోకేష్‌కి తోడల్లుడు అయ్యారు. నారా లోకేష్ తోడల్లుడు అంటే ఇక చంద్రబాబుతో ఎలాంటి బంధుత్వమో చెప్పనవసరం. విశాఖ ఎంపీగా భరత్‌కు మామ బాలకృష్ణ, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌ల అండదండలు ఎలాగో ఉన్నాయి. మరోవైపు మాజీ ఎంపీ ఎంవీవీఎస్ మూర్తి మనుమడిగా రాజకీయ నేపథ్యం ఉన్న భరత్ గీతం విద్యాసంస్థల అధినేతగా అధినేతగా అందరికీ సుపరిచుతులే. అదీకాక పొలిటికల్‌గా యాక్టివ్‌గా ఉంటారు. 2019 ఎన్నికల్లో స్వల్ప తేడాతో పరాజయం పాలైన ఆయన అప్పటి నుంచి అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటూ మొన్నటి ఎన్నికల్లో 5 లక్షల పైచిలుకు రికార్డ్ మెజార్టీతో ఎంపీగా గెలిచారు. దాంతో సహజంగానే భరత్ విశాఖ జిల్లా టీడీపీకి పెద్దదిక్కుగా మారారు. రాష్ట్రంలోనే 95 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిచిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు మంత్రి పదవి దక్కుతుందని భావించినా సమీకరణలు కలిసి రాలేదు. దాంతో ఆయన్ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రకటించారు. రాష్ట్ర వ్యవహారాలకు పరిమితం అవ్వడంతో భరత్‌కు స్థానికంగా ప్రాధాన్యత పెరుగుతుంది. ఇక రాష్ట్రంలోనే రెండో అత్యధిక మెజార్టీ సాధించిన భీమిలి ఎమ్మెల్యే , మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుకు పదవుల కోసం పార్టీ మారతారన్న పేరుంది. అదీకాక ఆయన వియ్యంకుడు నారాయణకు మంత్రి పదవి దక్కిడం కూడా గంటాకు ఛాన్స్ లేకుండా చేసిందంట. ఈ సారి మంత్రి వర్గ కూర్పులో చంద్రబాబు పార్టీ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని సీనియర్లకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు .. కనీసం మరో 15 ఏళ్లు రాజకీయం చేయగల నేతలకే ఎక్కువగా పదవులు కట్టబెట్టారు. అందుకే విశాఖ నుంచి వరుసగా గెలుస్తున్న ఎమ్మెల్యేలను కూడా పక్కన పెట్టారు. ఆ క్రమంలో సీనియర్లలో ఒకింత అసంతృప్తి కనిపిస్తున్నప్పటికీ జిల్లాలో భరత్ చూపిస్తున్న చొరవ పార్టీ శ్రేణులను ఆశ్చర్యపరుస్తోందంట. విశాఖ పార్లమెంటు నియోజకవర్గం లో ఎలాంటి కార్యక్రమం జరిగినా అందరూ భరత్‌కే ప్రయారిటీ ఇస్తున్నారట. అది ఒకరిద్దరు ఎమ్మెల్యేలకు మింగుడు పడటం లేదంటున్నారు. ఆ క్రమంలో విశాఖ టీడీపీలో భరత్ సూపర్ పవర్‌గా మారుతున్నారన్న టాక్ వినిపిస్తుంది. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు నిర్వహించే చాలా కార్యక్రమాల్లో కూడ భరత్ చొరవగా పాల్గొంటున్నారు. అయితే గంటా శ్రీనివాసరావు తన నియోజకవర్గంలో అన్ని కార్యక్రమాలలో తానే స్వయంగా చేసేసుకుంటున్నారు. ఎంపీ హాజరయ్యే ఏ కార్యక్రమానికి దాదాపుగా గంటా శ్రీనివాసరావు హాజరు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడిగా ఉన్న పల్లా శ్రీనివాసరావు ఎంపీ కార్యక్రమంలో పాల్గొంటే మాత్రం గంటా శ్రీనివాసరావు అటువైపు ఓ చూపు చూస్తున్నారు. లేకపోతే గంట ఎంపీ భరత్ కార్యక్రమాలను దాదాపుగా బాయికాట్ చేస్తున్నట్లే కనిపిస్తుంది. వైజాగ్ జిల్లాలో ఉన్న ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు నాయకులు సహకరించినా, సహకరించకపోయినా భరత్ మాత్రం అందరికీ అందుబాటులో ఉంటూ ఎంపీగా తన పని తాను చేసుకుపోతున్నారు. పార్టీ బలాన్ని కాపాడుకుంటూనే, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తూ అందర్నీ ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. విశాఖలో భరత్‌ను హైలెట్ చేయడానికే జిల్లాలో ఎవరికీ మంత్రి పదవి ఇవ్వలేదన్న ప్రచారానికి చెక్ పెట్టేలా వ్యవహరిస్తున్నారు. మరి ఆయన ఎంపీగా గెలిచి 4 నెలలే అవుతుంది. మున్ముందు ఆయన స్పీడ్ ఎలా ఉంటుందో.. పార్టీలో ఎంత కీలకంగా తయారవుతారో చూడాలి.

# టీచర్లకు వరుస గుడ్ న్యూస్‌లు

విజయవాడ-సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ టీచర్లకు ముఖ్యమైన గమనిక. ఎస్‌సీఈఆర్టీ (రాష్ట్ర విద్య పరిశోధన, శిక్షణ మండలి)లో డిప్యుటేషన్‌పై పనిచేసే పోస్టులకు దరఖాస్తు చేసేందుకు పురపాలక ఉపాధ్యాయులకు అవకాశం కల్పించింది. ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ పోస్టులకు సంబంధించి.. ప్రభుత్వ, జిల్లా పరిషత్తు పాఠశాలల్లోని వారికే మొదట అవకాశం కల్పించారు. ఇటు పురపాలక టీచర్లకూ డిప్యుటేషన్ ఇవ్వాలని విన్నవించడంతో.. ఈ మేరకు వారికి కూడా అనుమతి ఇచ్చారు. విద్యా శాఖ ఎస్‌సీఈఆర్టీలో 34 పోస్టులను డిప్యుటేషన్‌పై భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చింది. ఆసక్తి ఉన్నవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ సూచించింది.. ఈనెల 25లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల్ని సమర్పించాలి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన దరఖాస్తుల్ని 28వ తేదీ నుంచి 30 వరకు పరిశీలన.. నవంబరు 4, 5వ తేదీల్లో సిబ్బందికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. అలాగే దరఖాస్తు చేసుకునేవారికి.. ఈ ఏడాది సెప్టెంబరు 28నాటికి 15 ఏళ్ల బోధన అనుభవం ఉండాలి. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నవారికి, ఎంఫిల్, పీహెచ్‌డీ వారికి ప్రాధాన్యం ఉంటుంది. మరోవైపు నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని కోరాయి. రాష్ట్రంలో కరోనా, సహజ మరణాలతో.. దాదాపు 3 వేల మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు చనిపోయారని గుర్తు చేశారు. అలాగే పంచాయతీరాజ్ శాఖలో కారుణ్య నియామకాలు అమలు చేయకపోవడంతో ఆయా కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి అన్నారు. కారుణ్య నియామకాలకు సంబంధించి అర్హులైన కుటుంబ సభ్యుల్ని సింగిల్ టైమ్ సొల్యూషన్ కింద ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ మేరకు కేబినెట్‌లో చర్చించాలని కోరారు.. అలాగే 12వ పీఆర్సీ కమిషనర్ నియామకంతోపాటు 30 శాతం మధ్యంతర భృతి చెల్లించాలని, పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కూడా రిక్వెస్ట్ చేశారు. మరోవైపు ఎయిడెడ్ బోధన, బోధనేతర సిబ్బంది కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాలు కల్పించాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం ఎయిడెడ్ బడుల్లో పనిచేస్తున్న 3,005 మందికి ఆరోగ్యకార్డులు ఇవ్వాలి అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వంలో విలీనమైన సిబ్బందికి పదోన్నతుల సర్వీస్ సమస్య పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశారు. అంతేకాదు తెలుగు, హిందీ, సంస్కృతం, పీఈటీ ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాలని కోరారు. విద్యార్థులు లేని బడుల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ప్రభుత్వ పాఠశాలల్లో శాశ్వతంగా సర్దుబాటు చేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు. పంచాయతీరాజ్‌శాఖలో కారుణ్య నియామకాలకు సంబంధించి ఇటీవల పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ అంశాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.. కారుణ్య నియామకాలను పూర్తి చేయాలని అధికారుల్ని ఆదేశించారు.

# అనిల్‌కుమార్‌కు.. అరుదైన గౌరవం



- శిథిలావస్థలోని ఆలయ కోనేరుకు పూర్వవైభవం
- గ్లోబల్ టూరిజం అవార్డుతో గుర్తింపు
- తెలంగాణ టూరిజంశాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డు





**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం)**

అనంతపురం కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం కోనేరుకు దానిని పునరుద్ధించిన డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్ కు గ్లోబల్ టూరిజం అవార్డ్స్ 2024 లో అరుదైన గౌరవం లభించింది. వివరాల్లోకి వెళితే..14వ శతాబ్దానికి చెందిన అనంతపురం శివారులో ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం కోనేరు తెలియని వారు ఉండరు చాలా దశాబ్దాల పాటు ఈ కోనేరు శిథిలావస్థలో ఉండడం దాన్ని అనంతపురం అనిల్ కుమార్ 2020లో గమనించడం పూర్వ వైభవం తేవాలి అనే ఉద్దేశంతో ఓ యజ్ఞముల కేవలం 7 రోజుల్లో దాన్ని పునరుద్ధించి అందులో ఒక బోరు వేయించి మళ్లీ ఆ కోనేరు నిండా నీళ్లు వచ్చేలా చేసి దాన్ని అందరికీ అందుబాటులో తెచ్చారు. అనిల్ కుమార్ మరియు దేవస్థానం వారు ఇటువంటి చారిత్రాత్మక కోనేరును మన సంస్కృతిని ప్రతిబింబించే వాటిని పూర్వ వైభవం తేవడం వల్ల వాటిని జనాల్లోకి తీసుకొని వెళ్లడం వలన టూరిజంకి ఎంతో మేలు జరిగే ఒక విషయం అటువంటి ఒక సున్నితమైన అంశాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఏటా గ్లోబల్ టూరిజం అవార్డ్స్ వివిధ నగరాల్లో కార్యక్రమం జరిపేది ఈ సంవత్సరం గ్లోబల్ టూరిజం అవార్డ్స్ 2024 హైదరాబాద్ నగరంలోని తాజ్ డెక్కన్ లో జరగడం విశేషం అందుకు అనంతపురం అనిల్ కుమార్ పునరుద్ధించిన కోనేరు అవార్డు సాధించడం అనంతపురం నగరానికి గర్వకారణం. శనివారం నాడు జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి చేతులు మీదుగా అనిల్ కుమార్ ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి ఎన్నో మన జిల్లాలో విలువైన చారిత్రాత్మక కట్టడాలు ఉన్నాయని వాటిని పట్టించుకున్న పాపాన టూరిజం శాఖ గాని పురావస్తు శాఖ గాని దృష్టిసాదించలేదని బాధపడ్డారు. తనలాంటి వారు ముందుకొచ్చి తమ డబ్బు ఖర్చుపెట్టి ఏమన్నా చేయాలన్నా కానీ ఈ ప్రభుత్వ శాఖలో ముందుకు రాకపోవడం శోచనీయమన్నారు. 2020లో ఈ కోనేరు విషయంలో కూడా అదే జరిగిందని ఈ శాఖల చుట్టూ ఎంత తిరిగినా ప్రయోజనం లేకపోయినా తానే ముందడుగు వేసి పునరుద్ధించిన ఇప్పటికీ ఇంతటి చరిత్ర ఉన్న కోనేరుని మన జిల్లా టూరిజం మ్యాప్ లో లేకపోవడం సిగ్గుచేటని వాపోయారు. ఈ అవార్డుతోనైనా సంబంధిత అధికారులు యంత్రాంగం మేలుకొని ఇటువంటి వాటిని పీపుల్ పాటిస్పేషంతో బాగుచేసి ప్రజలకు మన అనంతపురం ఘన చరిత్ర చాటి చెప్పాలని కోరుకున్నారు. ఈ కోనేరు జీవం పోసుకోవడానికి ప్రధాన కారణం ఇద్దరు ఎల క్ట్రిషన్లు ఈ కోనేరుపై దృష్టి పెట్టి తమకు చేతనైనంత చేసి మధ్యలో వదిలేయడం దాన్ని కొన్ని సంవత్సరాల తర్వాత తన కంట పడటం దేవస్థానం వారు సహకరించడం అన్నీ వెలసి నేడు ఇలా జీవం పోసుకుందని సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వం ముందుకొచ్చి అధికారులు చిత్తశుద్ధితో మన ఘన చరిత్రను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి అనే దృఢ సంకల్పం ఉంటే తనలాంటి ఎందరో ముందుకు వచ్చి చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు.













# మానవ అక్రమ రవాణా నిర్మూలన పోస్టర్ విడుదల




**మైదుకూరు, సూర్య వాస్తవం:** ఎన్జీవో ఆస్ట్రేలియా ఏ-21, ది మూమెంట్ ఇండియా ముంబై, గ్రామ జ్యోతి సొసైటీ మదనపల్లి వారి సంయుక్త సహకారంతో అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో మైదుకూరు లో నిర్వహించే "వాక్ ఫర్ ఫ్రీడమ్" కార్యక్రమంలో భాగంగామానవ అక్రమ రవాణా నిర్మూలన పత్రికను మైదుకూరు డిఎస్పి "రాజేంద్ర ప్రసాద్" మరియు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ "సయ్యద్ హసం" కలసి డీఎస్పీ కార్యాలయం నందు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పుట్టిన పసికందు నుండి వయో వృద్ధుల వరకు అన్ని రకాల వయసులో వారు అక్రమ రవాణాకు గురవుతున్నారని, బానిసత్వాన్ని అంతచేసినప్పుడే ప్రజలందరూ స్వేచ్ఛగా జీవించగలుగుతారని చేయి చేయి కలిపి మానవ ఆక్రమ రవాణా లేని సమాజాన్ని స్థాపించాలన్నారు. ఎవరైనా మానవ అక్రమ రవాణా గురైతే 1098 మరియు 181 హెల్ప్ లైన్ నెంబర్ ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వాగ్దానం శివశంకర్, ములపాకు నాగేశ్వర్ రెడ్డి, మోతే ఉపేంద్ర సుబ్బు ఇమ్మడిశెట్టి సతీష్ బాబు పాల్గొన్నారు.

# మొరాయించిన టికెట్ యంత్రం



**కడప, సూర్య వాస్తవం ప్రతినిధి:** మదనపల్లి నుండి కడప వెళుతున్న బస్సు రాయచోటి బస్టాండ్లో ఆపిన బస్సు కొద్దిసేపు తర్వాత ప్యాసింజర్లు ఎక్కారు, మిషన్ పనిచేయడం లేదు అందరూ దిగండి తీసుకున్న వాళ్ళు టికెట్ కూర్చోండి అని బస్సు బయలుదేరింది, కండక్టర్కు ఏ మార్గం లేదా మనకు టికెట్ తీసుకుంటే అది మీ దగ్గర అంటే ఏమి లేదు మిషిన్ పనిచేయడం లేదు వేరే బస్సులో బయలుదేరండి., ప్యాసింజర్ ఒకటి నా దిగి బస్టాండ్లో కడప బస్సు కు ఎదురుచూస్తున్నారు, చాలాసేపటి నుంచి ఒక బస్సు రాలేదు ఈ ఒక బస్సు వస్తే కూడా ఇలా ప్రాబ్లం వచ్చింది. కడప డిపో. దీనిపైన అధికారులు గమనించే అవసరం ఉంది. ఆర్టీసీ కు నష్టం మరియు ప్యాసింజర్లు పోవుటకు కష్టం

# భౌతిక, రసాయన శాస్త్ర, జీవ శాస్త్ర వర్క్ షాప్




**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** సర్ సి.వి.రామన్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అదివారం స్థానిక గీతాశ్రమంలోని శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కాలేజీ లో భౌతిక, రసాయన శాస్త్ర, జీవ శాస్త్ర వర్క్ షాప్ నిర్వహించారు. ఫిజిక్స్ లో కాంతి పరావర్తనం, వక్రీభవనం కు సంభందించిన ప్రయోగాలను చేసి చూపించారు. బయాలజీ కి సంభందించి ఏకదల బీజ, ద్విదల బీజ, కాండం వేరు, ఆకు అడ్డుకోతలు మరియు కోడి ద్వారా టెండాన్, లిగమెంట్ మెదడు దృక్నాడి మరియు జీర్ణవ్యవస్థను గురించి వివరించారు. ఫిజిక్స్, బయాలజీ కి సంభందించి 40 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న రిసోర్స్ పర్సన్లు గోపీనాథ్ రెడ్డి, నరసింహులు, తిరుమల కొండు, సుబ్బనాయుడు, విజయమోహనరెడ్డి, క్లబ్ కార్యదర్శి అల్లా భకష్ పాల్గొనారు.

# పల్లె పండుగతో గ్రామాల్లో నూతన శోభ



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** పల్లె పండుగతో గ్రామాల్లో నూతన శోభ సంతరించుకుందని మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి తెలిపారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా మండల పరిధిలోని గోపవరం గ్రామానికి ప్రభుత్వం నుండి గ్రామ పంచాయితీ అభివృద్ధికి విడుదలైన 20 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిన పంచాయతీల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించి, అభివృద్ధి పనులకు అంచనా వేసి వెంటనే నిధులు మంజూరు చేయించి, పనులను ప్రారంభించేందుకు భూమి పూజ నిర్వహించామని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గద్దె మోష, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, యువ నాయకులు బచ్చల ప్రతాప్, టిడిపి నాయకులు దొడియం సుబ్బారెడ్డి, అల్లాబకాష్, మల్లెల భాస్కర్ రెడ్డి, మిల్లు శ్రీనివాసులు, రామకృష్ణ, ఈశ్వర రెడ్డి, లక్ష్మణ్, పంచాయతీ రాజ్ ఏఈఈ గణేష్, డిఈ లక్ష్మినారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరుగని పోరాటం




**కడప, సూర్య వాస్తవం:** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ అలుపెరుగని పోరాటం చేస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,, జెఎసి సెక్రటరీ జనరల్ కె.ఎస్.ఎస్.ప్రసాద్ అన్నారు. ఆదివారం యుటిఎఫ్ స్వర్ణోత్సవ జిల్లా మహాసభల సందర్భంగా నగరంలో ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ కోటిరెడ్డి సర్కిల్ నుంచి ప్రారంభమై సంధ్యా సర్కిల్, ఎర్రముక్కపల్లె సర్కిల్, ఎస్వి ఇంజినీరింగ్ కళాశాల మీదుగా యుటిఎఫ్ భవన్ వరకు నిర్వహించారు. ర్యాలీలో యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొన్నారు. డ్రమ్స్ వాయిద్యాల మధ్య ఉపాధ్యాయులు నృత్యం చేస్తూ ర్యాలీని కొనసాగించారు. అనంతరం యుటిఎఫ్ భవన్ ఎదుట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ ఎస్టిఎఫ్ఎస్ఐ జెండాను ఆవిష్కరించగా, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. మహాసభ ప్రారంభానికి ముందు ఉపాధ్యాయులు గీతాలు ఆలపించారు. ఇటీవల మృతి చెందిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, మరి కొంతమందికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా మహాసభనుద్దేశించి కె.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ యుటిఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా స్వర్ణోత్సవాలు చేసుకుంటున్నామని తెలిపారు. అందరికి సమాన అవకాశాలు ఉండాలనే ఉద్దేశ్యంతో సోషలిస్టు సమాజం కోసం యుటిఎఫ్ను మన పెద్దలు ఏర్పాటు చేశారని చెప్పారు. ఎన్నో లక్ష్యలు, ఆశయాలు, డిమాండ్స్ సాధించుకున్నామన్నారు. హక్కుల కోసం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం ఎంతో పోరాటం చేశామని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ విద్యా విధానం కోసం పోరాడింది యుటిఎఫ్ మాత్రమే అన్నారు. 1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణల ఫలితంగా ప్రభుత్వంలో, ఉపాధ్యాయుల్లో ఆలోచన దోరణలు మారుతూ వచ్చాయని తెలిపారు. ముందు తరం నాయకులు ఎక్కడ పని చేస్తుంటే అక్కడే నివాసం ఉండి స్థానికులతో, విద్యార్థుల తల్లిదండ్రుల్లో మమేకమై పని చేసేవారని చెప్పారు. ఉపాధ్యాయులు వైద్యులుగా, పోస్టుమెన్స్, ఫీల్డ్ అసిస్టెంట్లుగా ప్రజలకు సేవ చేసేవారన్నారు. సమాజంలో మిళితమై పని చేసేవారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు, విద్యారంగానికి ఉపయోగపడే ఏ శిక్షణనైనా యుటిఎఫ్ స్వాగతిస్తుందని తెలిపారు. అనవసర యాప్ల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. బోధన సమయంలో యాప్లను పట్టించుకోవద్దన్నారు. ప్రభుత్వ విద్యారంగం ఉంటేనే మనం, సంఘం ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. అధికారుల ఆవేదన, నాయకులు డిమాండ్స్ వేదికపై విన్నామని చెప్పారు. యుటిఎఫ్ డిమాండ్ చేయడానికి ఏర్పాటు చేసిన సంఘం కాదన్న విషయం గమనించాలన్నారు. ప్రభుత్వ బడులను ఎలా నిలబెట్టుకోవాలో ముందు ఆలోచించాలని పేర్కొన్నారు. సమాజశ్రేయస్సు కోరుకునేవారిగా ప్రభుత్వ బడులను కాపాడుకుందామని తెలిపారు. ఏ పాఠశాలను మూసివేయవద్దని యుటిఎఫ్ గా చెబుతున్నామన్నారు. పని సర్దుబాటు లోప బుయిష్టంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ కొత్త యాక్ట్ తీసుకువచ్చి ప్రతిఏడాది బదిలీలు, ప్రమోషన్లు ఉండేలా చేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులకు రూ.20వేల కోట్లు బకాయిలు ఉన్నాయని, రూ.3.50 కోట్లు మాత్రమే తీర్చారని చెప్పారు. పిఆర్సి కమిషన్ వేయాలని, అప్పటి లోపు ఐఆర్ సాధించుకోవాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ యుటిఎఫ్ జిల్లాలోని అన్ని మండాల్లో ఉండడం హర్షణీయమని పేర్కొన్నారు. పిఆర్సి ఉద్యమంలో యుటిఎఫ్ ముందు భాగాన ఉందని చెప్పారు. ఉపాధ్యాయులు పోరాట స్ఫూర్తితో సిఐటియు ముందుకు వెళు తుందన్నారు. 42 రోజుల పాటు అంగన్వాడీలు దీక్షలు చేసి గత ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపారని పేర్కొన్నారు. యుటిఎఫ్ పోరాటాలకు సిఐటియు అండగా ఉంటుందని తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మిరాజ, నవకోటేశ్వరరావు మాట్లాడుతూ 1974, ఆగస్టు 10న యుటిఎఫ్ స్థాపించబడిందని చెప్పారు. అప్పటి నుంచి విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతుందన్నారు. ప్రభుత్వాలకు తాబేదారులుగా యుటిఎఫ్ ఎప్పుడు పని చేయలేదని పేర్కొన్నారు. 117 జివొ పై ఏ సంఘం నోరుమెదపకపోతే యుటిఎఫ్ ఆందోళన చేసిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు మూతపడితే పేద విద్యార్థులు నష్టపోతారని చెప్పారు. ఉపాధ్యాయులు, నాయకుల కృషితో యుటిఎఫ్ భవనం నిర్మించుకున్నామన్నారు. యుటిఎఫ్ కు సహకరిస్తున్న వారికి కృతజ్ఞతులు తెలిపారు. డిప్యూటీ డిఇఒ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ యుటిఎఫ్ సేవలు అభినందనీయమని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సంబంధాలు కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్య పరిష్కారానికి, పరిరక్షణకు రాష్ట్ర మహాసభల్లో ప్రణాళికలు రూపొందించుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక విద్యారంగం అస్థవ్యస్థమై పోయిందని తెలిపారు. సిపిఎస్ రద్దు చేసి పాతపెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. బకాయి ఉన్న పీఎఫ్, ఎపిజిఎల్, పిఆర్సి, టిఎలు చెల్లించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై యుటిఎఫ్ మొనగాడి సంఘంగా ముందుండి పోరాడుతుందని పేర్కొన్నారు. సికె దిన్నె ఎండిఒ -2 రమావేది, కడప ఎండిఒ గంగిరెడ్డి ప్రసంగించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఎస్ఐ జిల్లా కార్యదర్శులు రవి, శివకుమార్, జెవివి జిల్లా అధ్యక్షులు షామీర్ బాష, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు నాగార్జునరెడ్డి, సహాధ్యక్షులు రవికుమార్, ట్రెజరర్ కె.నరసింహారావు యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన వారోత్సవాలు




**మైదుకూరు, సూర్య వాస్తవం:** మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన పెంచేందుకు, కడప జిల్లాలోని మైదుకూరు పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నెహ్రూ యువ కేంద్రం, కడప మరియు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమం ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం యువతను మరియు వారి భవిష్యత్తును ఎంతగా ప్రభావితం చేస్తుందో వివరించారు. శారీరక మరియు మానసిక ఆరోగ్యంపై తీవ్ర నష్టాన్ని కలిగించే ఈ వ్యసనం నుండి యువత ఎలా తప్పించుకోవాలో, తగిన జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో వివరిస్తూ, ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని అన్నారు. సదస్సులో భాగంగా కెమిస్ట్రీ అధ్యాపకులు అయ్యవారు రెడ్డి, విద్యార్థులలో కీలకమైన నిర్ణయాలు తీసుకునే నైపుణ్యాలను మరియు మిత్రుల ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో వివరిస్తూ, ఒక ఇంటరాక్టివ్ వర్క్షాప్ నిర్వహించారు. మాదకద్రవ్యాలను సామాజిక సందర్భాల్లో తిరస్కరించడం కోసం పాత్రపోషణ సెషన్లను నిర్వహించి, ఒత్తిడి మరియు భావోద్వేగ సమస్యలకు తగిన పరిష్కార మార్గాలను చూపించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి, మాదకద్రవ్య దుర్వినియోగంపై అవగాహన పెంచేందుకు గ్రామాల్లో మరియు సమాజంలో ఎలా మార్పులు తీసుకురావాలో చర్చించారు. ఈ సమస్యను పరిష్కరించడానికి సమగ్ర చర్చల ఆధారంగా, కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవడం ఎంత ముఖ్యమో ఆయన వివరించారు. మెదడుచర్చల ద్వారా ప్రజల్లో మార్పులు తీసుకురావడం ఈ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొనే మార్గమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జువాలజీ లెక్చరర్ నరసింహారావు, కామర్స్ లెక్చరర్ చిన్నరాయుడు, ఫిజిక్స్ లెక్చరర్ కె. శుభాన్ సాహెబ్, కళాశాల సిబ్బంది మరియు అనేక మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో కవుల పాత్ర ఎనలేనిది



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** సమాజ నిర్మాణంలో కవుల పాత్ర ఎనలేనిదని వీరాంజనేయులు కొనియాడారు. ఆదివారం స్థానిక గీతాశ్రమంలో వినూతనంగా ఆహ్లాదకరమైన ప్రకృతిలో, శ్రీకృష్ణుని సన్నిధానంలో ఏర్పాటు చేసిన డాక్టర్ పెరుగు భవాని శంకర్ రచించిన "విపంచిక" ఖండ కావ్యము పుస్తకావిష్కరణ సభ దిగ్విజయంగా జరిగింది. డాక్టర్ సోమా లక్ష్మీ నరసయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెంగల వీరాంజనేయులు దీప ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. వీరాంజనేయులు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో కవుల పాత్ర ఎనలేనిదని, రాజు దేశాన్ని పాలిస్తే, కవి ప్రజల మనసుల్ని పాలిస్తాడని వివరించారు. తన చిన్ననాటి మిత్రుడు విపంచిక రచయిత పెరుగు భవానీ శంకర్ గొప్ప దేశభక్తి కలిగిన కవి, వీరు పుట్టుకతోనే భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను పునికిపుచ్చుకున్నారని కొనియాడారు. ప్రస్తుతం పాశ్చాత్య వ్యామోహంలో భారతీయ యువత చిక్కుకొని నిర్వీర్యం కావడం కవి సహించలేకపోతున్నాడు.తన రచనల ద్వారా నిద్రాణమైన భారతీయులను మేల్కొపుతూ, భారతీయ సంస్కృతి, విలువల గొప్పదనాన్ని ఆటవెలది ఛందస్సులో అద్భుతంగా తెలియచేశాడన్నారు. కవిశ్రీ డాక్టర్ బుర్రి సుబ్బారాయుడు యాదవ్ మాట్లాడుతూ భవాని శంకర్ తన జీవితం భారతమాత సేవకే అంకితం చేసి, రెండు కావ్యాలను రచించి భారతీయులను జాగృతం చేసే బాధ్యతను తలదాల్చడం చాలా గొప్ప కార్యంగా భావిస్తున్నానన్నారు. సప్త సంతానాలలో కావ్యం కవికి శాశ్వతమైన కీర్తిని నిలుపుతుందన్నారు. కాల్వ చలపతి పుస్తక సమీక్ష చేస్తూ విపంచిక తనలో భారతీయ ఆత్మను సాక్షాత్కరింప చేస్తుందని, భారతీయ విలువలను మనకందిస్తుందన్నారు. పుస్తక పఠనం జ్ఞాన శిఖరాలను చేరుస్తుందని విపంచికను కొనియాడారు. కవి మాట్లాడుతూ భారతీయత ఓ అద్భుతమైన సైన్స్ అని, భారతీయతను విడువడమంటే వజ్రాలను విడిచి, గాజు ముక్కలను ఎరుకోవడమేనని అన్నారు. ప్రజలు జాతీయవాద భావాలతో దేశాన్ని కాపాడుకోవాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన మారెళ్ళ మల్లిఖార్జున రావు మాట్లాడుతూ భవాని శంకర్ సంస్కార వంతమైన, దేశభక్తియుతమైన తన భావజాలాన్ని ఈ విధమైన అందరికి అర్థమయ్యే పద్య ఖండకావ్యంగా తీసుకురావడం అభినందనీయమని అన్నారు. కవి వందన సమర్పణతో సభ దిగ్విజయంగా ముగిసింది.

# జొన్న రొట్టెలో పోషక విలువలు

**దువ్వూరు, సూర్య వాస్తవం:** మధుమేహులకు మంచిదంటున్న డైటీషియన్లు, పోషక విలువలు అధికమంటున్న పరిశోధకులు, జొన్న తింటే ఆరోగ్యం మిన్న, జొన్న రొట్టెను ఒకప్పుడు పేదలు తినే ఆహారం. వరి అన్నం ఫేమస్ అయ్యాక వారూ జొన్నల వినియోగం తగ్గించారు. పల్లెల్లో ఇప్పటికీ చాలా ఇళ్లల్లో ఆహారంగా తీసుకునేది జొన్న రొట్టెనే. బి.కాంప్లెక్స్ విటమిన్స్‌కు తోడు ఫైబర్, విటమిన్ ఏ, విటమిన్ సి, క్రూడ్ ఫ్యాట్, అమినో యాసిడ్స్ ఇలా అత్యవసర పోషకాలు అధికంగా ఉండే ఆహారం జొన్న. ఆరోగ్యం మెరుగుపడాలంటే ఇది తప్పనిసరి. మధుమేహులకు ఇది చక్కటి భోజనం అని కూడా చెబుతున్నారు. నగరంలో జొన్న రొట్టెలకు ప్రాచుర్యం ఇటీవల బాగా పెరిగింది. అంతకు ముందు హోటల్స్‌లో జొన్న రొట్టె కనిపించడం తక్కువే కానీ, పెరిగిన ఆరోగ్యాభిలాషులతో స్టార్ హోటల్స్ కూడా జొన్న రొట్టెను తమ మెనూలో జోడించాయిప్పుడు. వీధులలో రూ.10లకే లభిస్తున్న జొన్నరొట్టె పలు హోటల్‌లలో వాటి స్థాయిని బట్టి రూ.30 నుంచి రూ.50 వరకూ చార్జి చేస్తున్నారు. ఏ రోటీ మంచిది. చపాతీ, రోటీ ఏదైనా తక్కువ కాలంలోనే తినేయాలి. లేదంటే అవి పాడైపోయే అవకాశాలున్నాయి. కానీ జొన్నరొట్టెకు ఆ ఇబ్బంది లేదు. కాస్త ఆలస్యమైనా దీనిని ఇబ్బంది లేకుండా తినేయొచ్చు. జొన్నరొట్టెలో ఉన్న రెండు రకాలలో ఒకటి కడక్ రోటీ. ఇది గట్టిగా ఉంటుంది. మరోటి సాఫ్ట్‌రోటీ! మెత్తగా ఉంటుంది. వేడిగా ఉన్నప్పుడే దీనిని తినేయాలి. కానీ కడక్ రోటీ అలా కాదు. కొన్ని వారాలైనా పాడయ్యే అవకాశాలు తక్కువగాఉంటాయి. దీనిని సంప్రదాయ పద్ధతులలో నిల్వ





చేస్తే వీటి జీవితకాలం మరింత పెరుగుతుంది. మన నగరంలో జొన్న రొట్టెను వెజిటేబుల్ కర్రీ లేదంటే చికెన్ కర్రీ లాంటి వాటితో కలిపి తీసుకుంటుంటారు. కొంతమంది పచ్చడితో కలిపి కూడా తింటుంటారు. జొన్న అనగానే ముందుగా గుర్తొచ్చేది జొన్నరొట్టె, కానీ, పశువుల మేతకు కూడా జొన్నలు వాడుతుంటారు. అయితే, ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు ఓ అడుగు ముందుకేసి ఈ జొన్నతో సిరప్, ఇథనాల్, బయో ఫ్యూయల్ కూడా తీయొచ్చంటూ నూతన వంగడాలనూ సృష్టించారు. ఇంకో విశేషమేమిటంటే,దీని నుంచి ప్లాస్టిక్ కూడా తయారు చేయొచ్చని చెబుతున్నారు. పోషకాలు సమృద్ధిగా కలిగిన ఆహారం జోవార్. గ్లూటెన్ లేకపోవడం, పలు ఆరోగ్య ప్రయోజనాల కారణంగా న్యూ క్వినోవాగా దీన్ని పిలుస్తున్నారు. దీనిలో కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్ ఉండటం వల్ల మధుమేహులకు చక్కటి అవకాశంగా నిలిచింది. ఇది నెమ్మదిగా గ్లూకోజ్‌ను విడుదల చేస్తుంది. శాకాహారులకు ఇది అత్యుత్తమం. 100 గ్రాముల జొవార్‌లో 10.4 గ్రాముల ప్రోటీన్ ఉంది. మన శరీరానికి ప్రతిరోజూ అవసరమైన ఫైబర్‌లో 40శాతం ఇది అందిస్తుంది. చెడు కొలెస్ట్రాల్ (ఎల్ డి ఎల్) తగ్గించడంలో సహాయపడటంతో పాటుగా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గ్లూటెన్ పదార్థాల ఎలర్జీ ఉన్న వారితో పాటుగా ఉదరకుహర వ్యాధి (సెలియాక్ డిసీజస్) ఉన్నవారికి ఇది మేలు చేస్తుంది. జొన్నలలో ఐరన్, కాల్షియం, విటమిన్ బి, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ వంటివి ఉన్నాయి. దీనివల్ల చర్మం, జుట్టు,గుండె, ఎముకల ఆరోగ్యానికి కూడా ఇవి దోహదపడతాయి. జీర్ణక్రియనూ మెరుగుపరుస్తుంది. జొన్నలను రోటీ రూపంలో మాత్రమే కాదు ఇడ్లీ, దోశ రూపంలో తినొచ్చు. ఊబకాయులు బరువు తగ్గేందుకు కూడా ఇది చక్కటి ఎంపిక. దువ్వూరు మండలంలో గడిపాడు, దువ్వూరు, కానగూడూరు, చింతకుంట, తదితర గ్రామలల్లో రొట్టెలు అమ్ముతున్నారు.

# రవికళ్యాణ్‌కు ముంబైలో ఘనంగా సత్కారం

**మైదుకూరు, సూర్య వాస్తవం:** భూమిరెడ్డి రవికళ్యాణ్ ను ముంబైలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాష్ట్రరత్న అవార్డుతో ఘనంగాసత్కారం, ముఖ్యఅతిథిలైన వారి చేతుల మీదుగా మహారాష్ట్ర ముంబై లో శూన్య సే శిఖర్ ఫౌండేషన్ డైరెక్టర్ ఆర్గనైజేషన్ నోబెల్ శాంతి బహుమతికి నామిని డాక్టర్ చంద్ర కాలాసింగ్ వారి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర రతన్ అవార్డుఅక్టోబర్ 18 వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు వాటర్ పోర్ట్ బిల్డింగ్ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నమెంట్ బిల్డింగ్-1 సిడి బార్ బీవాళ రోడ్డు జలవాద్ నగర్ జుహులిన్, అందేరి వెస్ట్, మహారాష్ట్ర రాజధాని ముంబైలో అవార్డు దేశ స్వాతంత్ర సమరయోధులలో ఒక్కరైనా ఫ్రీడమ్ ఫైటర్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాష్ట్రరత్న అవార్డును ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జాతీయ సేవ ఉత్తమ పి ఓ అవార్డు గ్రహీత భూమిరెడ్డి రవి కళ్యాణ్ కు నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర రత్న అవార్డు మహారాష్ట్ర రాజధానిలో ఉన్న ముంబై( బొంబే) లో ఆర్మీ, నేవీ సోల్జర్స్, డాక్టర్స్, పోలీస్ ప్రముఖులు, ముఖ్య అతిథుల మధ్య భూమిరెడ్డి రవికళ్యాణ్ కు ప్రశంసా పత్రం ఫోటో ఫ్రేమ్,నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాష్ట్రరత్న అవార్డుతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సోల్జర్స్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు ఘన నివాళి అర్పిస్తూ జాతీయ జెండాలు ఊపుతూ దేశ సేవలో సేవలందిస్తూ అనేకమంది ప్రాణాలు కోల్పోయారని మరి కొంతమంది దేశ సరిహద్దు ప్రాంతాలలో దేశ రక్షణకై కాల్పులలో బాంబు పేలుళ్లలో ప్రాణాలు కోల్పోగా మరి కొంతమంది శరీరా భాగాలను కాళ్లు చేతులు కోల్పోయి వీల్ చేరుకు పరిమితమయ్యారని అయినా కూడా దేశ సేవనే ప్రాణంగా జీవిస్తున్నారని ఊపిరిగా దేశభక్తిగా వారి సేవలు మరువలేదని సోల్జర్స్ దేశానికే ఎప్పటికి అంకితం చేస్తున్నారని దేశ సేవలో కాళ్లు చేతులు కోల్పోయి స్టేజి మీద ఇప్పటికి దేశ సేవ మర్చిపోకుండా మాట్లాడడం వారి మోటివేషన్ నేను కలలుగన్న ఆర్మీ సోల్జర్ గా నేనెందుకు కాలేకపోయానని అసంతృప్తి ఉండేదని కానీ ఉపాధ్యాయ వృత్తిలో సమాజ సేవలో ఏదో ఒక పరంగా అటు ఎన్ఎస్ఎస్ ఎన్సిసి సెకండ్ ఆర్మీ సోల్జర్ గా నా వంతు సమాజానికి దేశ సేవను చేస్తున్నందుకు సంతృప్తి కలిగి ఉన్నానని ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కడప జిల్లా మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో ఉండే భూమిరెడ్డి మనోహర్, భూమిరెడ్డి మార్తమ్మ దంపతుల చివరి కుమారుడు భూమిరెడ్డి రవికళ్యాణ్ కు ముంబైలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాష్ట్రరత్న అవార్డు కు





ఎంపికై అవార్డు తీసుకోవడం జరిగిందని ఈయన మైదుకూరులోని శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజ్ (ఎస్ బి ఎస్ వై ఎం) డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ గా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా తెలుగు లెక్చరుగా కాజీపేట మండలం సాహిత్య డిగ్రీ కళాశాలలో తెలుగు అక్షరాలుగా ఉన్నారని ఇతని ఉన్నతమైన కళ, సేవలను గుర్తించి సుభాష్ చంద్రబోస్ రాష్ట్రరత్న అవార్డు పొందడం జరిగిందని ఇదివరకు కళా, సేవ రంగాలలో ఆయన వరించిన అవార్డులు పురస్కారాలు జాతీయ సేవా పథకం ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అవార్డు, గిడుగు కళాసాహిత్య జాతీయ పురస్కారం, పాన్ ఇండియా ఐకానిక్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు,కళారత్న, సేవారత్న, కడప జిల్లా సేవరత్న, కేబీఆర్ సంస్థ జాతీయ సేవ రత్న పురస్కారం, జనసేన సొసైటీ యూత్ పార్లమెంట్ బెస్ట్ విషెస్ పురస్కారం, ఢిల్లీలో ట్రైబల్ ట్రైనింగ్ జన జాగృతి ప్రశంసా పత్రం, అసాంఘిక కార్యక్రమాలు మత్తు పదార్థాల నిర్మూలనపై పరిష్కారం వివిధ అవార్డులతో సమాజసేవ కార్యక్రమాలతో ముందుకువెళ్తున్నానని ఈ అవార్డు భారతదేశంలోని ముంబయి, పూర్వం దీనిని బొంబే అని పిలిచే ఇది భారత దేశంలోని ఒక ముఖ్య నగరం. ఇది మహారాష్ట్ర రాష్ట్ర రాజధాని, భారత దేశంలో ఢిల్లీ తర్వాత రెండవ అత్యంత జన సమ్మర్ధం గల నగరం. అలాగే ప్రపంచంలో జనభా పరంగా ఏడో స్థానంలో ఉంది. దీని ప్రస్తుత జనాభా 13 మిలియన్లు. ఇది మహారాష్ట్రలోని పశ్చిమ సముద్ర తీరంలోని సాష్టీ ద్వీపంలో ఉంది. అటువంటి మహానగరమైన ముంబై లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర రత్న అవార్డు పొందడం ఎంతో సంతోషదాయకమని ముంబై ఇండియా గేట్ వాల్ వద్ద సముద్ర తీర ప్రాంతాన నేతాజీ, చత్రపతి శివాజీకి జేజేలు పలుకుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాష్ట్రరత్న అవార్డుతో ఫోటోలు దిగడం ఎంతో ఆనందాన్ని కలిగించాయని ఇక్కడ ఉండే ఆచార వ్యవహారాలు కల్చర్ విధానం నిరంతర జన సమూహంతో హడావిడి రద్దీ




కలిగిన ప్రయాణాలు ఎత్తైన శిఖరాల్లో ఉన్న భవన నిర్మాణాలు వింతైన కట్టడాలు 18 ప్లాట్ఫారంలో కలిగిన చత్రపతి శివాజీ రైల్వే స్టేషన్ పూర్వ కట్టడాలతో దేవాలయ శిఖరాలుగా నిరంతర స్వచ్ఛభారత్ను అవలంబిస్తూ అటు ప్రళయం నిశ్శబ్దాన్ని కలిగించే పశ్చిమ సముద్ర తీరం స్టీమర్లు పెద్దపెద్ద పడవలు మస్తకారుల చేపల వేటలు సముద్ర బోటింగ్ కుటుంబ సమేతంగా ఆనందాన్ని ఆహ్వానించే ప్రకృతి పర్యావరణం ఫోటోలు సెల్ఫీలతో చిత్రీకరణ అన్నిటినీ సమృద్ధిగా ఉన్న ముంబై ప్రాంతం తనలోని అనుభూతులను మరింత రెట్టింపు చేశాయని అటువంటి ప్రదేశంలో మరణం లేని మహాయోధుడు స్వాతంత్ర్య భారతంకోసం పోరాడుతూ కనుమరుగైన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర రత్న అవార్డు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నుంచి తను ఒక్కరే ఎన్నికైనట్లు ఈ అవార్డు తీసుకోవడం ఎంతో సంతోషదాయకంమనలోని అణువణువు అర్పితం ఈ దేశానికి సమర్పితంస్వాతంత్ర యోధుల,వీరుల సేవలు మరువలేనిది దేశ సేవకుల చరిత్రలు ఆదర్శాలు రేపటి భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ఈనాటి యువతరానికి తెలియజేయడం నావంతు బాధ్యత నిరంతరం దేశ సేవా భావంతో ముందుకు వెళ్తున్నట్లు తెలుపడం జరిగింది.

# ఆక్రమణకు గురైన జగనన్న కాలనీ స్థలంలో పెంచుతున్న మామిడి

**రాయచోటి, సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లాలోని రాయచోటి పరిసర ప్రాంతంలోని నారాయణ రెడ్డి గారి పల్లె సమీపన గల జగనన్న కాలనీలో ఇటీవల పేదలకు ఇచ్చిన కాలనీ వేలాది ఇండ్లకు సంబంధించి కాలనిలో విద్యుత్ సబ్ స్టేషన్ కు ప్రభుత్వం కేటాయించిన జాగాను అక్కడ గ్యాస్ పైప్ లైన్ పోతుందనే ఉద్దేశంతో అధికారులు ఆ స్థలాన్ని వదిలేసి కాళీ పెట్టడం వలన ఆ జాగాను సంబంధిత విఆర్ఓ శంకరయ్య ఎర్రగుంట్లకు చెందిన సైదుల్లాకు అప్పజెప్పి అతని వద్ద నుంచి చేతివాటం తీసుకొని ఆ భూమిని కబ్జా చేయించి అందులో మామిడి చెట్లను వేయించినట్లు కాలనీవాసులు నుండి తెలిసింది. మూడు నెలలు అవుతున్న సంబంధిత రెవెన్యూ అధికారులకు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు



వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇతను గతంలో కూడా పనిచేసిన వీరబల్లి లక్కిరెడ్డిపల్లి మండలాల్లో పని చేసిన అక్కడ కూడా ఇదే విధంగా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.అధికారులు ఇతనికి షోకాజ్ నోటీసులు ఇచ్చినప్పటికీ తన బాధ్యతలో ఎలాంటి మార్పు లేదని పలువురు ఆరోపి స్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు చొరవ తీసుకొని జగనన్న లేఅవుట్లలో ఆక్రమణకు గురైన ఎకర న్నరా స్థలాన్ని స్వాధీన పరుచుకొని కాలనీ అవసరాలకు ఉపయోగించుకున్నట్లైతే బాగుంటుందని కాలనీవాసులు కోరుతున్నారు. అదేవిధంగా ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న విఆర్ఓ అప్పై చర్యలు తీసుకోవాలని కూడా కాలని వాసులు బాబోతున్నారు. ఈ విషయంపై వీఆర్వో శంకరయ్యను వివరణ కోరెందుకు కాల్ చేయగా ఎలాంటి స్పందన రాలేదు.

## అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలు



**కడప, సూర్య వాస్తవం:** నవంబర్ 16 నుండి 21 వరకు జరగబోయే ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కడప అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవాలకు ఎపిపిసిసి చీఫ్ వైయస్ షర్మిలా రెడ్డిని ఆహ్వానించిన అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి "ఖ్వాజ సయ్యద్ షా ఆరిఫుల్లా హుస్సేని, దర్గా సిబ్బంది పాల్గొన్నారు.

## శివ కొండారెడ్డి నీ పరామర్శించిన నాయకులు



**కడప జిల్లా, సూర్య వాస్తవం ప్రతినిధి:** కడప నగరంలో రిమ్స్‌లో నిన్న జరిగిన దాడి లో గాయపడిన కడప నగర టిడిపి అధ్యక్షుడు సానపు రెడ్డి శివ కొండారెడ్డి నీ పరామర్శించిన కమలాపురం సీనియర్ నాయకులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి,జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కో ఆర్డినేటర్, కడప అసెంబ్లీ ఇన్చార్జి సుంకర శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు బో రెడ్డి నాగేంద్ర జనసేన సీనియర్ నాయకులు జీవి రమణ, శేషు గోపి పొలిటికల్ సెక్రెటరీ ఫ్రాన్సిస్ అలి పాల్గొన్నారు.

## ఘనంగా జగన్మోహన్ రాజు జన్మదిన వేడుకలు

**వీరబల్లి, సూర్య వాస్తవం:** మండలంలోని మట్లి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మ దిన వేడుకలను మట్లి సర్పంచ్ నాగార్జున చారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మట్టి ఎల్లంపల్లి కూడలి నందు కార్యకర్తలు అభిమానులు కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మోడం లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ నాగమణి, ఎంకే జయచంద్ర, వెంకటేశ్వర్లు, పుల్లగూర కేశవులు కనితి వెంకటరమణ ధర్మయ్య నాయకులు పాల్గొన్నారు.

## పెళ్లి శుభాకాంక్షలు తెలియజేసిన టౌన్ సీఐ



**మదనపల్లి, సూర్య వాస్తవం:** మదనపల్లి నగరం ఎన్వీఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన వలిమా ఫంక్షన్ లో స్థానిక వన్ టౌన్ సిఐ చాన్ భాష పాల్గొని పెళ్ళికొడుకు నాసిర్ భాషను శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ రిసెప్షన్ కార్యక్రమంలో ఆఫ్గాని ఆరిఫుల్లా ఖాన్, ఇక్బాల్ బాషా, జాకీర్ ఖాన్ రావుఫ్ ఖాన్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటేసి మహిళా రైతుకు తీవ్ర అస్వస్థత

**మదనపల్లె క్రైమ్, సూర్య వాస్తవం:** పాము కాటేయడంతో ఓ మహిళా రైతు తీవ్ర అస్వస్థతకు గురైనట్లు మదనపల్లె జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపారు. పీటీఎం మండలం, పులికల్లుకు చెందిన సోమశేఖర్ భార్య అనిత (29) రోజు మాదిరిగానే ఆదివారం పాడి పశువులను పొలం వద్దకు మేతకు తోలుకొని వెళ్ళింది. పశువులను అక్కడి మైదానంలో వదిలి



పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా, చెట్ల మధ్యలో ఉన్న పాము ఆమె కాలిపై కాటేసింది. దీంతో తీవ్ర అస్వస్థతకు గురైన బాధితురాలిని కుటుంబీకులు గమనించి వెంటనే 108లో బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అక్కడి నుంచి మదనపల్లెకు తీసుకు వచ్చారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు ఆమెకు మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటు ఉంది.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన జీవన జ్యోతి విద్యార్థిని ఆఫియా




**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** స్థానిక జీవనజ్యోతి పాఠశాలలో 10 వ తరగతి చదువుచున్న ఎస్.కె. ఆఫియా అనే విద్యార్థిని ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 17 విభాగంలో వాలీబాల్ పోటీలకు ఎంపిక అయినట్లు జీవనజ్యోతి విద్యాసంస్థల కరస్పాండెంట్ అమరనాథ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన ఈ విద్యార్థినిని పాఠణల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్ తో కలిసి అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్మాయి పోటీలలో కూడా ఆమె ప్రతిభ కనపరిచి ప్రొద్దుటూరుకు, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల పిఈటి లు గండి ఆంజనేయులు, సంజీవ్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## కమిషనర్ మల్లికార్జునకి సన్మానం



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** స్థానిక గాంధీ పార్కులో ఆదివారం సద్భావన సేవా సమితి మరియు మన ప్రజా సేవా సమితి సంయుక్తంగా ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మల్లికార్జునకి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో మురికి కాలువలో చెత్తను ప్యాకెట్లుగా చుట్టి కాలంలో వేయడం అలాగే చిన్నచిన్న వ్యాపారస్తులు జ్యూస్ ప్యాకెట్లు టీ కప్పులు కవర్లు అట్టలు ఇవన్నీ మురికి కాలువల్లో వేయడం వలన మురికి నీరు పోలేక దోమలు పట్టణంలో ఎక్కువ ఉత్పత్తి అవుతున్నాయని, పట్టణ ప్రజలు సహకరించి సాయంత్రం పూట గాంధీ రోడ్ లో మున్సిపల్ బండి వస్తుంది చెత్తను బండిలో వేయాలని కోరారు అలాగే పట్టణంలో కుక్కల బెడద ఎక్కువ ఉన్నందువల్ల వాటి నివారించేందుకు ప్రణాళిక సిద్ధం చేశాము అని తెలిపారు మున్సిపాలిటీ సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన ప్రజా సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, సద్భావన సేవాసమితి గౌరవ అధ్యక్షులు పుల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు అల్లా బకాష్, ఉపాధ్యక్షులు లక్ష్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, కింగ్ బాషా మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో కూలిన చింత చెట్టు



మదనపల్లె క్రైమ్, సూర్య వాస్తవం: అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న వందల సంవత్సరాల నాటి ఓ చింత చెట్టు ఆదివారం ఉదయం జాతీయ రహదాలపై కూలి పోయింది. ఈ సంఘటనలు పెను ప్రమాదం తప్పినప్పటికీ, సైకిల్ పై వెళు తున్న ఓ పాద చారి చంద్రాచారి(60) కాళ్ల చేతులు నడుము విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. అయితే అతనికి తృటిలో ప్రాణాపాయం తప్పిందని పోలీసులు తెలిపారు. గాంధీ రోడ్డు లోని జాతీయ రహదారిపై చింతచెట్టు ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడేలా కూలిందని సమాచారం అందుకున్న వన్ టౌన్ సీఐ చాంద్ బాషా, ట్రాఫిక్ ఎస్ఐ సుబ్రహ్మణ్యం, టీడీపీ యువనేత పూలకుంట హరి సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా సహాయక చర్యలు చేపట్టారు. యంత్రాలతో కొమ్మలను కత్తిరించి రోడ్డుపైన చెట్టు లేకుండా చేశారు. అటవీశాఖ అధికారి త్యాగ చెట్టును రోడ్డుపైన లేకుండా తొలగించే కార్యక్రమాలను సహాయకులతో చేపట్టడంతో అతన్ని పోలీసులు అభినందించారు. కాగా ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాధితునికి మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో ప్రధమసికిత్సలు అందించి అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో తిరుపతికి తరలించారు.

## గ్రామాభివృద్ధి పనులకు శ్రీకారం



**దువ్వూరు, సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ-ప్రగతికి అండగా గ్రామాభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని మండల అభివృద్ధి అధికారి సి. రామకృష్ణ ,ఉపాధి ఏపీవో డాక్టర్ వసంత్ కుమార్‌లు పేర్కొన్నారు. శనివారం దువ్వూరు మండలంలోని బుక్కాయపల్లె,యం. ఎర్రబల్లె, మాచనపల్లె గ్రామ పంచాయితీలల్లో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాలు మేరకు అంతర్గత సీసీ రోడ్లకు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పనులకు శంకుస్థాపనచేసిన ఎంపీడీవో రామకృష్ణ ఉపాధి హామీ ఎపిఓ వసంత కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుక్కాయపల్లె గ్రామ పంచాయతీలో సిసి రోడ్డు నిర్మాణానికి 4లక్షల రూపాయలు,మాచనపల్లె 9 లక్షల రూపాయలు,యం. ఎర్రబల్లె పంచాయతీలో 11.80లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని వారువివరించారు. ఈ పనులను వెంటనే ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, సర్పంచులు చంద్రశేఖర్ రెడ్డి, మాదార్ భీ, ఎంపీటీసీ సభ్యులు చెన్నక్క గారి సిద్ధారెడ్డి, టిడిపి నాయకులు బూట్ల సుబ్బారెడ్డి, ఎస్ నాగేశ్వర్ రెడ్డి, ఎస్ రామ సుబ్బారెడ్డి, ఎస్ భాస్కర్ రెడ్డి, కృష్ణయ్య, చాగంరెడ్డి వీరనారాయణరెడ్డి, చాగంరెడ్డి రామసుబ్బారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు కృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి ,సచివాలయ సిబ్బంది నరేష్, భరత్, శ్రీలేఖ రెడ్డి, రజిత, శ్రీకాంత్, శివకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి 15 పొటేళ్లు మృతి

**అన్నమయ్య, సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా, గాలివీడు మండలం, తూముకుంట పంచాయతీ, నాయనివారిపల్లెకి సమబంధించిన కొర్రు రామప్పనాయుడు,అనే గొర్ల కాపరికి సంబంధించిన 15 పొట్టేళ్ళు ఆదివారం సాయంత్రం 4:40 గంటలకు పిడుగుపడి అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు గొర్ల యజమాని రామప్పనాయుడుని ఫోన్లో పరామర్శించి మృతి చెందిన గొర్లకు సంబంధించి ప్రభుత్వం తరపున ఆదుకుంటామని అధైర్య పడవద్దని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మంత్రివర్యులు మాట్లాడి బాధిత రైతును ఆదుకోవాల్సిందిగా మంత్రి ఆదేశించారు.



# గ్రామీణ ప్రాంతాలకు మహర్దశ

**చెన్నూరు, సూర్య వాస్తవం:** గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళుతుందని తద్వారా గ్రామీణ ప్రాంతాలకు అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని కొండపేట( బయనపల్లె) మెయిన్ రోడ్డు నుండి బంగ్లా రోడ్డు మీదుగా కనపర్తికి వెళ్లే మెయిన్ రోడ్డు చర్చి ఎస్సీ కాలనీ వరకు 21 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలలోని ప్రజల మౌలిక వసతుల కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు, అందులో కొండపేటలో భాగంగానే21 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో లాగా కాకుండా ఎక్కడైతే సమస్య ఉందో ఆ సమస్యను గుర్తించిన వెంటనే ఆ సమస్యకు పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. కొంతమంది కొండపేట గ్రామ ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రైతులకు కొండపెట్ట చెరువుకు రోడ్డు వేయాలని అలాగే సచివాలయం వద్ద నుండి ప్రభుత్వ పాఠశాల వరకు రోడ్డు నిర్మాణం, అదేవిధంగా మసీదు వద్దకు రోడ్డు వేయాలని ఆయనను కోరడం జరిగింది. వెంటనే ఎమ్మెల్యే స్పందించి ఈ పనుల నిమిత్తం జనవరిలో కొండపేటకు ప్రత్యేకంగా కోటి రూపాయలు మంజూరు





చేయించి వెంటనే పనులు ప్రారంభించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం, అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా పనిచేస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుంటుందని ఆయన తెలిపారు, కాగా కొండపేటలో గోకులం పథకం కింద చిన్ని, మురళి, లక్ష్మీదేవి లకు షెడ్లు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుంగ చంద్రశేఖర్ యాదవ్, ఎంపీటీసీ నాగిరెడ్డి, పెద బల్లె సుధాకర్ రెడ్డి ,బాలకృష్ణారెడ్డి ,సుధాకర్ రెడ్డి ,మోహన్ రెడ్డి, ప్రసాద్, నాగయ్య ,సునీత ,బాషా, సాదక్ గౌస్ ,తెలుగుదేశం పార్టీ నాయకులు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, ఇంది రెడ్డి శివారెడ్డి, గుమ్మల్ల మల్లికార్జున రెడ్డి, షబ్బీర్ హుస్సేన్, తాడి గోట్ల వెంకటసుబ్బారెడ్డి,( బుజ్జన్న) మాజీ అటవీ శాఖ డైరెక్టర్ రామన శ్రీలక్ష్మి, పుత్తా వేణుగోపాల్ రెడ్డి, జిల్లా పార్లమెంటరీ అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్, బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం, ఐ టి డి పి మణికంఠ,తదితరులు పాల్గొన్నారు.



# వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురికి తీవ్ర గాయాలు

**మదనపల్లె క్రైమ్, సూర్య వాస్తవం:** వేరువేరుగా జరిగిన మూడు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు తీవ్రంగా గాయపడి ఆదివారం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లి మండలం కోళ్ల బైలు పంచాయితీ జగన్ కాలనీకి చెందిన రూపేష్ (30) చిప్స్ వ్యాపారం నిర్వహించి సాయంత్రం ఇంటికి వెళుతుండగా, నీరుగట్టుపల్లె లోని కాట్లాటపల్లె రోడ్డు ఆంజనేయుని స్వామి గుడి వద్ద స్కూటరిస్టు పెద్ద శబ్దంతో వేగంగా వచ్చి రోడ్డు పక్కన నిలబడి ఉన్న రూపేష్ ని ఢీకొట్టి వెళ్లిపోయాడు. ఈ ప్రమాదంలో కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డ బాధితుని వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో డాక్టర్లు రెఫర్ చేయడంతో కుటుంబీకులు బెంగళూరుకు తరలించారు. ఘటన సమాచారం అందుకున్న వన్ టౌన్ సిఐ చాంద్ బాషా బాధితున్ని విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పుంగనూరులో బైకు అదుపు తప్పి పడి మహిళ తీవ్రంగా గాయపడినట్లు పుంగనూరు పోలీసులు తెలిపారు. పట్టణానికి చెందిన స్వాతి(26) ఆదివారం బస్టాండ్ కూడలి వద్దకు బైకుపై వస్తుండగా ఎదురుగా వస్తున్న వాహనానికి సైడు ఇవ్వ బోయి అదుపు తప్పి పడి తీవ్రంగా గాయ పడింది. బాధితురాలని స్థానికులు పుంగునూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.





చికిత్స అనంతరం అక్కడి నుంచి మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య చికిత్సలు అందించగా కోలుకుంటోంది. మరో సంఘటన బి కొత్తకోట మండలంలో జరిగింది. బి.కొత్తకోట లోని చలిమామిడి గ్రామం, దయాలోళ్లపల్లెకి చెందిన దంపతులు రవి, రాధ(32) ఆదివారం వాల్మీకిపురం మండలం, చింతపర్తి వసతి గృహంలో చదువుకుంటున్న తన ఇద్దరి కుమారులను హాస్టల్లో వదిలడానికి బిడ్డల్ని వెంట తీసుకొని బైకుపై బయలు దేరారు. స్కూటర్ మార్గమధ్యం లోని కంటేవారిపల్లి వద్దకు రాగానే గుర్తుతెలియని వాహనం వారి బైకును ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన రవి, రాధ, పవన్ లను మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అనంతరం తిరుపతికి డాక్టర్లు రెఫర్ చేయడంతో కుటుంబీకులు రుయాకు తీసుకువెళ్లారు. ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# పంచాయతీ అభివృద్ధిలో భాగస్వాములు కండి

**దువ్వూరు, సూర్య వాస్తవం:** గ్రామ సర్పంచులకు తోడుగా ఉండి తమ గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు వార్డ్ మెంబర్లు కీలక పాత్ర వహించాలని దువ్వూరు ఎంపీడీవో సి.రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో వార్డు మెంబర్ల కు రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రామకృష్ణ మాట్లాడుతూ వార్డు మెంబర్లు ఎల్లప్పుడూ తమ విదీలలో కూడా తిరుగుతుండాలని తద్వారా అక్కడ ఏం జరుగుతున్నాయని అంశాలను క్షుణ్ణంగా తెలుసుకుని వాటిని పంచాయతీ తీర్మానంలో పొందుపరిస్తే గ్రామం అభివృద్ధి పొందవచ్చునని అన్నారు. ముందుగా పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ గ్రామ పరిధిలోని వీధులన్నీ పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకుంటూ, ఎక్కడ నీరునిల్వ లేకుండా చూసుకోవచ్చు అని, ఒకవేళ ఏదైనా నిధులు కావాల్సి వస్తే కూడా వాటిని అభివృద్ధి చెందేందుకు సర్పంచ్ తొ కలిసి గ్రామసభ నిర్వహించి వాటి ద్వారా నిధులు పొంది అభివృద్ధి చేయొచ్చునని అన్నారు. కేవలం వీటి ద్వారానే తమ గ్రామం మంచి పేరు తెచ్చుకుంటుందని తెలిపారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న గ్రామ వార్డు సభ్యులందరూ కూడా తమ గ్రామంలో అభివృద్ధి పనులకు సంబంధించి తమ గ్రామం అభివృద్ధి చెందేందుకు తీసుకోవాల్సిన అంశాలను తెలుసుకోవచ్చని తెలియజేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గోసుల వీరారెడ్డి, ఉపాధి హామీ ఎపిఓ వసంత కుమార్, పంచాయతీ కార్యదర్శులు, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.




# కూటమి ప్రభుత్వ పాలనలోనే పంచాయతీల అభివృద్ధి

**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:**
కూటమి ప్రభుత్వ పాలనలోనే పంచాయతీల అభివృద్ధి సాధ్యమని మాజీ మండల అధ్యక్షులు నంద్యాల రాఘవరెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని సోములవారిపల్లె పంచాయతీ ఈశ్వర రెడ్డి నగర్ గ్రామంలో ఉపాధి హామీ నిధులతో 20 లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణం పనులకు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించారన్నారు. అందులో భాగంగా సోములవారిపల్లె గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద సుమారు 12 లక్షలకు భూమి పూజ నిర్వహించామని, మరో 15 లక్షల నిధులు పెన్నా నగర్ లో పనులకు మంజూరు చేశారని వివరించారు. వాటికి సంబంధించి ముందుగా సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం గ్రామపంచాయతీలు బలోపేతం చేయాలన్న సంకల్పంతో ఉపాధి హామీ నిధులను గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం ఉపయోగిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం ఉపాధి హామీ నిధులను పంచాయతీల అభివృద్ధికి కాకుండా పక్కదారి పట్టించిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రశాంతి శేఖర్, ఉప సర్పంచ్ కృష్ణా రెడ్డి, వార్డు మెంబర్ గోటూరు వెంకటేశ్, పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈఈ గణేష్, డిఈ లక్ష్మినారాయణ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ దుర్గా అంజన్, స్థానిక టిడిపి నాయకులు భీమచర్ల రామచంద్రా రెడ్డి, పల్లేటి రామకృష్ణారెడ్డి, ఉలసాల గంగాధర్, పగిడేల సుబ్బారెడ్డి, ఆటో శ్రీను, షామీర్, షరీఫ్, మోహన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



# పంచాయతీ వారోత్సవాలలో చిత్తూరు ఎమ్మెల్యే



**చిత్తూరు, సూర్యా వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలలో" భాగంగా ఈరోజు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నాయుడు ఆదివారం గుడిపాల మండలంలోని పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రామాలను అభివృద్ధి చేయడానికి పల్లె పండుగ కార్యక్రమాన్ని ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా అన్ని పంచాయతీలలో నిధులను మంజూరు చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. గుడిపాల మండలంలో మంజూరైన సుమారు 6 కోట్ల రూపాయలు విలువ చేసే పనులకు గాను నేడు నారగల్లు కొత్తకోటలో సిమెంటు రోడ్డు నిర్మాణం, 197 రామాపురంలో స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణం, నంగమంగళం వెలురాం బట్టి గ్రామంలో బీటి రోడ్డు నిర్మాణం, పానాటూరు వద్ద బిటి రోడ్డు నిర్మాణానికి, 189 కొత్తపల్లిలోని కిలారి పల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి, రామాభద్రాపురంలో సీసీ రోడ్డు మరియు కల్వర్టు నిర్మాణం, బసవాపల్లిలోని గుర్రాలమిట్టలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు లాంఛనంగా శంకుస్థాపన చేశామన్నారు. ఇచ్చిన హామీలన్నీ సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని తెలిపారు. త్వరలోనే గ్రామాల అభివృద్ధితో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నడిపిస్తున్నారని తెలిపారు. 26వ తేదీ నుండి నిర్వహించే తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ 100 రూపాయలతో పార్టీ సభ్యత్వం నమోదు చేసుకుని 5 లక్షల వరకూ ప్రమాద భీమా ప్రయోజనాలును మరియు మట్టి ఖర్చులకి తక్షణ సాయంగా 10వేల రూపాయలను పొందవచ్చని ఇలాంటి బృహత్తర కార్యక్రమం చేపడుతున్న పార్టీ దేశంలో ఎక్కడా లేదు అని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. కార్యక్రమంలో మండల అధికారులు, టిడిపి మండల అధ్యక్షులు సుబ్రమణ్యం నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు బాలాజి నాయుడు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల హేమాద్రి నాయుడు, మాజీ జడ్పీటీసీ సుమతీ మురళీ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు రూప్ కుమార్, ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా సత్య సాయి తృతీయ వార్షికోత్సవం



**బి. కొత్తకోట, సూర్య వాస్తవం:** బి .కొత్తకోట నగర పంచాయతీ సత్యసాయి నగర్ లో వెలసిన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా మందిరం లో ఆదివారం బాబా వారి అవతార ప్రకటన దినోత్సవం తోబాటు తృతీయ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు ఓంకారం నామార్చన, సుప్రభాత సేవ, నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సత్య సాయిబాబా విగ్రహానికి పాలాభిషేకం, పంచామృతాభిషేకం, ప్రత్యేక పుష్పాలంకరణ, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు తోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం సాయిబాబా స్వామికి మహా నారాయణ సేవ అశేష భక్తజనవాహిని మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.కొత్తకోట నగర పంచాయతీలోని వందలాదిమంది మహిళా భక్తులు ఉపవాస దీక్షతో పెద్ద ఎత్తున హాజరై స్వామివారి ప్రత్యేక పూజలు పాల్గొని బాబా వారి ప్రత్యేక అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. తదుపరి బాబా సంకీర్తనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సత్య సాయి బాబా స్వామివారి తృతీయ వార్షికోత్సవం కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించి స్వామి సేవకు తరలివచ్చిన వందలాది మంది భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. సత్య సాయి బాబా తృతీయ వారి వార్షికోత్సవానికి బీ కొత్తకోట నగర పంచాయతీ నుండి కాక మండలంలోని పలు పంచాయతీల నుండి వందలాదిగా భక్తులు హాజరై స్వామివారి పూజలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు తో పాటు తీర్థ ప్రసాదాలు పొందడం విశేషం.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణన్ని అమలు చేయాలని డిమాండ్



**కాణిపాకం, సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకం లో పూతలపట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ,సూపర్ సిక్స్ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు చిత్తూరు ఆర్టీసీ బస్టాండ్ కాణిపాకం బస్ స్టాప్ వద్ద మహిళలకు ఉచితంగా బస్సు టికెట్లు అందించారు. ఆయన మీడియాకు వెల్లడిస్తూ తెలంగాణ కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసిందన్నారు. ఆంధ్రాలో టిడిపి పార్టీ హామీలు ఇచ్చింది తప్ప చేసింది ఏమీ లేదన్నారు. వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పోటుగారి భాస్కర్, ఏపీసీసీ మాజీ కార్యదర్శి పరదేశి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు నాయకులు డికెపి కన్నన్, మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి, గోవర్ధన్ రెడ్డి డిస్టిక్ లీగల్ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్బర్ బాషా, వెదురుకుప్ప మండల అధ్యక్షుడు కందుకూరి హుమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రక్త దాతలే ప్రాణదాతలు



**హిందూపురం టౌన్ సూర్య వాస్తవం:** హిందూపురం పట్టణంలోని ఆసుపత్రిలో జీనత్ అనే గోరంట్ల కు చెందిన మహిళకు శస్త్ర చికిత్సకు ఓపాజిటివ్ రక్తం దొరకక ఇబ్బంది పడుతుంటే ఈ విషయం తెలుసుకున్న టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన సంఘం వ్యవస్థాపకులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ టిప్పు సుల్తాన్ రక్తదాన సంఘం పట్టణ అధ్యక్షులు షేక్ షబ్బీర్ రక్తదాత లను సంప్రదించి సహకారం అందించారు టిప్పు సుల్తాన్ రక్త దాన సంఘ సభ్యులు షేక్ శావలీ .వసీమ్ ప్రయివేటు బ్లడ్ బ్యాంకు లో రక్త దానం చేశారు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ ప్రపంచంలో 4.5కోట్ల మంది తలసీమియా వ్యాధితో బాధపడుతుండగా భారతదేశంలో మూడు కోట్ల యాభై లక్షల మంది తలసీమియా మహమ్మారి తో బాధ పడుతున్నారని ప్రతి 20రోజులకు రక్తం దాతల ద్వారా దొరకక పోతే మరణమే శరణ్యమని ప్రతి 18సంవత్సరాలనుండి 65సంవత్సరాల ఆరోగ్యవంతులు బ్లడ్ బ్యాంక్ రక్త నిధి కి వెళ్లి స్వచ్ఛ%శీ%దంగా రక్తదానం చేసి కోట్లాది తలసీమియా బాధితుల కు ప్రాణదానం చేయవలసిన బాధ్యతను నిర్వర్తించాలని విజ్ఞప్తి చేశారు స్వచ్ఛందంగా రక్తనిధి వెళ్లి రక్త దానం చేస్తూ రక్తదానాన్ని వ్యసనంగా మార్చుకోవాలని అన్నారు. కుల మతాలకు వర్గ వర్ణాలకు అతీతంగా అనునిత్యం అత్యవసర సమయాల్లో టిప్పు సుల్తాన్ రక్తదాన సంఘం దాదాపు 1200 మంది దాతలతో అత్యవసర సమయాల్లో సహకరిస్తున్నారని అన్నారు కార్యక్రమంలో . .టిప్పు సుల్తాన్ రక్తదాన సంఘం నాయకులు నిసార్ అహ్మద్ జమీర్. అబూబకర్ బిలాల్ అమీన్.మానవ హక్కుల సంఘం రఫీక్ డీసీ జబీ ఫాజిల్.షఫీ. రక్తదాతను అభినందించారు.

# అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**చిత్తూరు, సూర్యా వాస్తవం:** చిత్తూరు నగరంలోని పాత పోలీసు ఫేవరెట్ గ్రౌండ్లో అక్టోబర్ 21వ తేదీన నిర్వహించనున్న అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి ముందస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ మణికంత చందోల్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు నిర్వహించారు. ఇందులో భాగంగా పెరేడ్ గ్రౌండ్లో ఫ్లాగ్ హైస్టింగ్, ఆయుధాల ప్రదర్శనకు స్టాల్స్, మార్చ్ ఫాస్ట్, ఫ్లెక్సీల ఏర్పాటు, ఇతర అన్ని రకాలైన ఏర్పాట్లకు చర్యలు చేపట్టారు. ప్రతి ఏడాది అక్టోబర్ 21వ తేదీన కార్గిల్లో మరణించిన అమరవీరులను స్మరించుకుంటూ పోలీసు అధికారులు శ్రద్ధాంజలి ఘటిస్తారు. ఈ కార్యక్రమాన్ని వారం రోజులపాటు నిర్వహిస్తారు. వారం రోజులలో ఒక్కొక్క రోజు ఒక్కొక్క సేవ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

## నారాయణ, చైతన్య పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలి



**హిందూపురం టౌన్, సూర్య వాస్తవం:** హిందూపురం టౌన్ నందు నారాయణ చైతన్య పాఠశాలలు సెలవు దినములో తరగతులు నిర్వహిస్తుంటే పాఠశాలలను బంద్ చేపించిన ఎంఈఓ గంగప్ప ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులలో సెలవులు ఇవ్వకుండా నారాయణ చైతన్య విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తున్నారని మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ గంగప్ప కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలల వద్దకు చెరుకుని పాఠశాలలను బంద్ చేయించారు విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా మానసికంగా వేధిస్తున్నటువంటి కార్పొరేట్ విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం డిమాండ్ చేశారు ఈ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించని కార్పొరేట్ విద్యాసంస్థలపైన శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**అన్నమయ్య, సూర్య వాస్తవం:** ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 21న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

## - జిల్లా కలెక్టర్



**చిత్తూరు, సూర్యా వాస్తవం:** అక్టోబర్ 21 తేదీన సోమవారం చిత్తూరు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ను ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని నూతన సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. దీని తో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

# రౌడీ షీటర్లకు వన్టౌన్ సీఐ కౌన్సిలింగ్



**చిత్తూరు, సూర్యా వాస్తవం 20:** చిత్తూరు నగరంలో రౌడీ షీటర్లకు వన్టౌన్ సీఐ జయరామయ్య కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆదివారం ఆయన మీడియాకు వెల్లడిస్తూ జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ ఆదేశాల మేరకు శనివారం రాత్రి 22 మంది రౌడీ షీటర్ లకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు వెల్లడించారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా పెంచామన్నారు. నగరంలో ఎలాంటి అల్లర్లు, విద్వేషాలు, శాంతి విఘాతాలు కలగకుండా శాంతి పరిరక్షణలో భాగంగా పాత నేరస్తులకు హెచ్చరికలను జారీ చేశామన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పదని హెచ్చరించారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా ఆదివారం రాజుపాలెం మండల పరిధిలోని పొట్టిపాడు గ్రామానికి ప్రభుత్వం నుండి గ్రామపంచాయతీ అభివృద్ధికి విడుదలైన 10 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు గ్రామ ప్రజలు వేల్పుల ప్రతాప్ యాదవ్, చింతల వెంకటరమణ, వేల్పుల హరికృష్ణ, గుద్దేటి లక్ష్మీనారాయణ, మైల సుబ్బారాయుడు, మైల రాంప్రసాద్, వేల్పుల భూపేష్, గుద్దేటి రామలక్ష్మీరెడ్డి, ఎం. హరిచంద్ర రెడ్డి, బయపురెడ్డి నరసింహారెడ్డి, ఎంపిడివొ రమణారెడ్డి, పంచాయతీరాజ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# రాయచోటి కడప మార్గంలో బస్సులు 8 వరకు నాన్ స్టాప్ నడవాలి

**కడప, సూర్య వాస్తవం ప్రతినిధి:** ప్రతి శాఖ నుంచి కడప పోయేవారు ఆలస్యం అయితే కార్యాలయంలో ఏడు గంటలు అవుతుంది ఆ తర్వాత బస్సులు రాయచోటి కడప ఉండవు, దీనిపైన ఆర్టీసీ ఆర్ఎం డిఎం చర్య తీసుకుని ఎనిమిది గంటల వరకు బస్సులు నడిపించాలని ఉద్యోగస్తులు బాధపడుతున్నారు. ఇంటికి చేరేవరకు 9 అవుతుంది 10 అవుతుంది బస్సు దొరికే వరకు, ఇంట్లో ఇబ్బంది కలిగే అవకాశం ఉంది. ఉద్యోగస్తులు మాట్లాడుకుంటున్నారు.